## విలేకరులు కావలెను

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

9703247143



TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక








సంపుటి: 16 | సంచిక : 95 | శనివారం 01. 8. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


# భద్రాచలం వద్ద పోటెత్తిన గోదావరి..

## రెండో ప్రమాద హెచ్చరిక జారీ

హైదరాబాద్ తెలంగాణ వాణి)
రాష్ట్రంలో కురుస్తోన్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరికి వరద పోటెత్తింది. శుక్రవారం ఉదయం 37.60 అడుగులు ఉన్న నది నీటిమట్టం.. మధ్యాహ్నానికి 48 అడుగులకు చేరింది. దీంతో అధికారులు 11,44,507 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నది నీటిమట్టం గంటగంటకూ పెరుగుతుండటంతో పరివాహక ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అంకిత్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాజెక్టులకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 698.02 అడుగులుగా ఉంది. ఇన్ ఫ్లో 10,282 క్యూసెక్కులు ఉంది. అలాగే ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 148 మీటర్లు కాగా.. ప్రస్తుతం 147.30 మీటర్లుగా ఉంది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,32,785 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో 1,32,785 క్యూసెక్కులు కొనసాగుతోంది. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు ఉండగా.. ప్రస్తుతం 1069 అడుగుల వద్ద నీటిప్రవాహం కొనసాగుతోంది.



# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను త్వరగా బదిలీ చేయాలి

- తెలంగాణ హై కోర్టు ఆదేశాలు జారీ
- శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో ఉత్తర్వులు
- లోతుకుంట భూముల వ్యవహారంలో ఇటీవల ఉన్నత న్యాయస్థానం విచారణ
- కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తప్పించాలని సీఎస్‌ను కు ఆదేశం
- వివాదాస్పద ఆస్తిలోకి యంత్రాలు, సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధం
- రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేయాలి





# నాంపల్లి కోర్టుకు కేటీఆర్..

- ఫార్ములా ఈ-కార్ రేసు విచారణ వాయిదా
- తదుపరి విచారణను ఏసీబీ ప్రత్యేక కోర్టు ఆగస్టు 25కి
- ఈ కేసులో ఏ1గా ఉన్న మాజీ మంత్రి కేటీఆర్
- నాంపల్లి కోర్టు పరిసర ప్రాంతాల్లో కొద్ది సేపు ట్రాఫిక్ స్తంభించింది.
- కేబినెట్ ఆమోదం పొందకుండా తప్పించుకున్నారని ఆరోపణ.
- ఆర్‌బీఐ నిబంధనలు, పన్ను విధానాలను ఉల్లంఘించి విదేశీ సంస్థలకు నిధులు బదిలీ
- ఏసీబీ అభియోగం. పన్నుల రూపంలో ప్రభుత్వంపై రూ.8.06 కోట్ల అదనపు భారం పడింది
- కేటీఆర్, అర్వింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు అవసరమైన అనుమతులు లభించిన అనంతరం చార్జిషీట్ దాఖలైంది.

# టామ్‌కామ్‌ను మరింత బలోపేతం చేయాలి

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ తెలంగాణ వాణి)
విదేశాల్లో ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ, ఉద్యోగ మేళాలతో పాటు వారికి అవసరమైన పాస్‌పోర్టు, ఆయా దేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యతను టామ్‌కాం తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు చెప్పారు. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లే వారికి పాస్‌పోర్టులు ఇప్పించడంతో పాటు వారు వెళ్లే దేశాల్లోని మ్యాన్ పవర్ కంపెనీలతో ఒప్పందాలను టామ్‌కాం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి శక్తి శాఖపై ఆ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి గారు, ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు మధ్య ప్రాచ్య దేశాలకు వెళుతుంటారని, ఈ క్రమంలో వారు ఏజెంట్ల చేతిలో మోసపోయి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. విదేశీ కంపెనీలతో టామ్‌కాం ఒప్పందం చేసుకోవడం ద్వారా అక్కడకు వెళ్లిన వారికి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే చర్చలు జరపడానికి, వారికి న్యాయం చేయడానికి వీలుంటుందని అభిప్రాయపడ్డారు. కార్మికులను విదేశాలకు తరలించే ఏజెంట్ల వివరాలు సేకరించి, వారు పంపించే ప్రతి వ్యక్తి వివరాలు నమోదు చేయాలి. ఈ వ్యవహారాల పర్యవేక్షణకు టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తాం. ఉద్యోగాలకు వెళ్లే వారికి లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లోనూ శిక్షణ ఇప్పించాలి" అని సూచించారు. "యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అవసరమైన రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలి. జర్మన్, జపనీస్, కొరియన్, చైనీస్, రష్యన్ తదితర భాషలు నేర్చుకునేందుకు వీలుగా స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలి" అని చెప్పారు. విదేశీ భాషలు నేర్పేందుకు స్థానికంగా ఆ భాషలో పట్టున్న వారితో పాటు ఆయా దేశాలకు చెందిన శిక్షకులను రప్పించాలని సూచించారు. ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చినట్లే, బ్లూ కాలర్ జాబ్‌లకు శిక్షణ పొందేవారందరికీ స్కాలర్‌షిప్‌లు ఇచ్చే అంశంపై అధ్యయనం ఆదేశించారు.



- పాస్‌పోర్టు నుంచి విదేశీ కంపెనీల్లో ఉద్యోగాల వరకు ఆ సంస్థ బాధ్యత తీసుకోవాలి
- మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో 'శక్తి' కార్యక్రమాలపై సీఎం సమీక్ష
- నూతన ఆవిష్కరణల కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు
- స్కిల్ యూనివర్సిటీలో విదేశీ భాషలు నేర్పేందుకు ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పించాలి
- ఏటీసీల్లో విద్యుత్ వాహనాలు, డ్రోన్ టెక్నాలజీకి సంబంధించిన కోర్సులు ప్రవేశ పెట్టాలి
- డిమాండ్‌కు తగినట్లుగా నర్సింగ్ కళాశాలలకు అనుమతి ఇవ్వాలి




# తెలంగాణలో 'ఫ్యామిలీ సర్టిఫికెట్' జారీ ప్రక్రియ ప్రారంభం

- రాష్ట్రంలో పౌర సేవలను మరింత వేగవంతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు
- రాష్ట్రవ్యాప్తంగా 'ఫ్యామిలీ సర్టిఫికెట్' జారీ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి
- ప్రభుత్వ పథకాలు, వివిధ రకాల సేవలు పొందేందుకు ఈ ఫ్యామిలీ సర్టిఫికెట్ ఎంతగానో ఉపయోగం
- ప్రజలు తమ ఫ్యామిలీ సర్టిఫికెట్‌ను సులభంగా పొందేలా ఏర్పాట్లు
- స్థానిక తహశీల్దార్ కార్యాలయాలు సమీపంలోని మీసేవా కేంద్రాల ద్వారా జారీ
- అధికారిక కుటుంబ సమాచారంతో కూడిన ఈ ఫ్యామిలీ సర్టిఫికెట్

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం

- హైజరైన ప్రధాని మోదీ
- ఉదయం 10:45 గంటలకు ప్రత్యేక విమానంలో భోగాపురం
- కారులో ప్రయాణికుల టెర్మినల్ భవనానికి చేరుకుంటారు.
- కూచిపూడి నృత్యంతో ప్రధానికి ఘన స్వాగతం
- శిలాఫలక ఆవిష్కరణ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి బహిరంగ సభలో ప్రసంగిస్తారు.



# సూర్య సరోవర్ యోజనకు రూ.5070 కోట్లు

హైదరాబాద్ తెలంగాణ వాణి)
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దేశీయ ఇంధనం, వ్యవసాయం, సముద్ర ఆధారిత వనరులు, క్రీడారంగాల సమగ్ర వికాసం లక్ష్యంగా రూ. 4.25 లక్షల కోట్లకు పైగా విలువైన 4 ప్రధాన పథకాలకు, వాటి పొడిగింపులకు ఆమోదం తెలిపింది. ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ సాధనలో ఈ నిర్ణయాలు కీలక మైలురాయిగా నిలవనున్నాయని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకాల ద్వారా ఇంధన స్వయం సమృద్ధి, రైతు సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగతి, క్రీడా రంగానికి అంతర్జాతీయ స్థాయిలో ఊతం లభిస్తుందని తెలిపింది. ఫ్లోటింగ్ సోలార్ ఫోటోవోల్టాయిక్ ప్రాజెక్టుల అభివృద్ధికి రూ. 5,070 కోట్ల ఆర్థిక వ్యయంతో 'ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.





# సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు

- మూడురోజులు ట్రాఫిక్ ఆంక్షలు
- ఈ మేరకు ఎక్స్ లో పోస్టు పెట్టారు.
- ఆగస్టు 2 నుంచి 4వ తేదీ వరకూ ఆలయం చుట్టూ 2 కిలోమీటర్ల పరిధిలో ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు

# జెన్‌జీని రేవంత్‌రెడ్డి అవమానించారు

- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి
- విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అనడం బాధాకరం
- ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానించడం సరికాదు
- ఫీజు రియంబర్స్ మెంట్ అడిగారని అక్కసుతో రేవంత్ ఈ వ్యాఖ్యలు
- విద్యార్థులను క్రిమినల్స్ తో పోల్చడం సిగ్గుచేటు
- విద్యా సంస్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు.
- జెన్ జీ ఆకాంక్షలకు వ్యతిరేకంగా వెళ్లవద్దని హితవుపలికారు.
- ఇదిలా ఉంటే సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో పెద్ద దుమారం



# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూత

హైదరాబాద్ తెలంగాణ వాణి)
నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూశారు. తీవ్ర అస్వస్థతతో ఐదు రోజులుగా యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత 12.5గంటలకు తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని యశోద ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. జూలై 26వ తేదీన ఉదయం హనుమకొండలోని తన నివాసంతో పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుటాహుటిన పట్టణంలోని రోహిణి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో వైద్యులు దాదాపు తొమ్మిది సార్లు సీపీఆర్ చేసి, ఆగిపోయిన గుండెకు లయ తెప్పించారు. అయినప్పటికీ స్పృహలోకి రాకపోవడం, పరిస్థితి విషమంగా ఉండటంతో సికింద్రాబాద్ యశోద ఆస్పత్రి తరలించారు. గత ఆదివారం పెద్ది అస్వస్థతకు గురయ్యారనే విషయం తెలియగానే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు హుటాహుటిన బయల్దేరి హనుమకొండకు వెళ్లారు. అక్కడ వైద్యులతో మాట్లాడి, పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం గ్రీన్ ఛానల్ ద్వారా స్వయంగా హైదరాబాద్‌కు తరలించారు. హనుమ కొండ ఆస్పత్రి నుంచి యశోద ఆస్పత్రికి తీసుకొచ్చే వరకు, అక్కడ అందుతున్న వైద్య సేవలను వారే స్వయంగా పర్యవేక్షించారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా ఆస్పత్రికి వచ్చి పరామర్శించారు. ఏం జేస్తారో తెల్వదు.. మా పెద్దిని కాపాడండి అంటూ యశోద ఆస్పత్రి వైద్యులను రిక్వెస్ట్ చేశారు. పెద్దిని బతికించుకోవడానికి పార్టీ చేసిన విశ్వప్రయత్నాలూ, డాక్టర్లు చేసిన కృషీ విఫలం కావడంతో గురువారం అర్ధరాత్రి ఆయన తుదిశ్వాస విడిచారు.





# ఆప్త మిత్రున్ని కోల్పోయా..

- పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల కేసీఆర్ తీవ్ర విచారం
- తెలంగాణ రాష్ట్ర సాధనలో పెద్ది జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న మాజీ సీఎం
- పార్టీ పట్ల అత్యంత విధేయతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు

# రేషన్ కార్డుల ఈ-కేవైసీ గడువు ఆగస్టు 31 వరకు పొడిగింపు



# విపంచిక భాగ్యనగర్‌తో రెండు గంటలు



చరిత్ర పరిశోధకురాలు విపంచిక భాగ్యనగర్ గురువారం నాడు సాయం త్రం మా ఇంటికి వచ్చి దాదాపు రెండు గంటల పాటు వివిధ అంశాలపై జరిపిన చర్చలు నాకు ఎంతో సంతోషాన్ని కలిగిం చాయి.ప్రస్తుతం విపంచిక అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఒకటైన పర్డ్యూ (ౡబతీ౨బవ) విశ్వవిద్యాలయంలో చరిత్ర విభాగ పరిశోధకురాలుగా పనిచేస్తుంది.విద్యుల్లత,జీవగడ్డ పత్రికల ప్రచురణ కర్తగా,సంపాదకునిగా పనిచేసిన,నాకు సాహిత్యో ద్యమ మిత్రులు,సన్నిహి తులైన భాగ్యనగర్ విజయ కుమార్ కు విపంచిక భాగ్యనగర్ అత్యంత సమీప బంధువు,వరసకు మనవరాలు.భాగ్యనగర్ విజయ్ కుమార్ ఉమ్మడి కరీంనగర్,ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాల్లో 1970 కి ముందు నుండే సాహిత్యో ద్యమంలో,సామాజికోద్యమాల్లో క్రియాశీలకంగా పని చేసి,ఎందరో సాహిత్యకారు లకు,జర్నలిస్టుకు,సామా జికోద్యమకారులకు ప్రేరణగా నిలిచిన వ్యక్తి. విప్లవ రచయితల సంఘం, వరంగల్ నుండి వరవర రావు సంపాదకత్వంలో వెలువడిన "సృజన"మాస పత్రిక ద్వారా చైతన్యం పొందడమే కాదు,వరంగల్ సృజన సాహిత్య కుటుంబ సభ్యుడుగా ఉన్నారు.

విజయ్ కుమార్ ఆ రోజుల్లోనే "బద్ లా", "రెక్కవిప్పిన రెవెల్యూషన్", పుస్తకాల ప్రచురణ కర్తగా, అలాగే"యుగ ప్రచరణలు గా వర్గీస్ రాసిన పాటలు, జననం,రైతుకూలీ విజయం,ఒగ్గు కథ లాంటివి కూడా వెలువరించారు. అంతేకాకుండా,జమ్మికుంట డిగ్రీ కళాశాల తెలుగు లెక్చరర్,ప్రముఖ రచయిత డాక్టర్ ఎం.వి.తిరుపతయ్య ప్రేరణలో "విద్యుల్లత"మాస పత్రికను తన మిత్రులు ఉమ్మెంతల వెంకట్ రెడ్డి, గోపు లింగారెడ్డిల సమన్వ యంతో వెలువరించిన సాహిత్యకారుడు విజయ్ కుమార్.ఆ తర్వాత,కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి తన సంపాద కత్వంలో "జీవగడ్డ" సాయం కాలం దినపత్రికను వెలు వరించి ఎందరో జర్నలిస్ట్ లను తీర్చిదిద్దాడు.ఇవ్వన్నీ నేను గతంలోనే రాసాను.

ఇక విపంచిక విషయానికి వద్దాం

ఇటీవలే సెలవుపై ఇండియాకు వచ్చిన విపంచిక భాగ్యనగర్ తన సమీపబంధువు,వరసకు తాత అయిన భాగ్యనగర్ విజయ్ కుమార్ సాహిత్యో ద్యమం గురించి సవివరంగా తెలుసుకునేందు ప్రయ త్నాన్ని ప్రారంభించారు.తన పద్నాలుగవ ఏటనే విజయ్ కుమార్ పార్కింసన్ వ్యాధి తో మృతి చెందడం వల్ల ఆయన గురించి కుటుంబ సంబంధాలు మినహా మరేవీ విపంచిక తెలుసు కోలేకపోయింది.ఇప్పుడు ఇండియా కు వచ్చిన విపంచిక ఇదే విషయమై వివరాలను తెలుసుకునేం దుకు విజయ్ కుమార్ గురించి తెలిసిన వాళ్ల దగ్గర నుండి సమాచారాన్ని సేక రిస్తుందట.అందులో భాగం గానే విపంచిక నన్ను కలిసేందుకు వచ్చింది. విపంచిక వస్తున్న విషయం ఫోన్ ద్వారా తెలుపడంతో నాకు ఆశ్చర్యంతో పాటు ఆనందం కలిగింది.

మా ఇద్దరి మధ్య జరిగిన సంభాషణల్లో విజయ్ కుమార్ గురించి నాకు తెలిసిన విషయాలను ఆమెకు వివరించాను. విపంచిక కూడా తన గురించి చెప్పింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కొలనూరు కు చెందిన విపంచిక హైస్కూల్ విద్యాభ్యాసం కరీంనగర్ లోనే జరిగింది.హైదరాబాద్ శ్రీచైతన్య హాస్టల్ లో ఉండి ఇంటర్ ను పూర్తిచేసింది.

తర్వాత ఢిల్లీ విశ్వవిద్యాల య పరిధిలోని మిరాండా హౌస్ కాలేజీ నుండి హిస్టరీ,పాలిటిక్స్ లో డిగ్రీ నీ చదివింది.ఇదే సమయంలో కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికైంది.

ఢిల్లీలోని ప్రతిష్టాత్మకమైన జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ నుండి పొలిటికల్ స్టడీస్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివి గోల్డ్ మెడల్ స్టూడెంట్ గా నిలిచింది.విపంచిక భాగ్యనగర్ ప్రస్తుతం అమెరికాలోని పర్డ్యూ యూనివర్సిటీ చరిత విభాగంలో పరిశోధనలు చేస్తున్నారు."జైళ్ల వ్యవస్థ, శిక్షలు – న్యాయాలు,వలస రాజ్యాల కాలంనాటి భారతదేశ చరిత్ర,లింగవి వక్షలు – హింస" లాంటి అంశాల్లో విపంచిక తన పరిశోధనను కొనసాగి స్తుంది.మార్చ్ 2025 లో పిట్స్ బర్గ్ లో జరిగిన త్రీ రివర్స్ గ్రాడ్యుయేషన్ హిస్టరీ కాన్ఫరెన్స్ లో విపంచిక సమర్పించిన "డిసప్పిరియన్స్ ప్రిజనర్స్, లైఫ్ అండ్ రెసిస్టెన్స్ ఆఫ్ ఆర్డినరీ క్రిమినల్స్ ఇన్ కలోనియల్ ఇండియా" అన్న పరిశోధనా పత్రానికి ద్వితీయ బహుమతి లభించింది.

విపంచిక రాసిన వ్యాసాలు, పుస్తక సమీక్షలు వైర్, ఎకనామిక్ పొలిటికల్ వీక్లీ లాంటి ప్రముఖ జాతీయ పత్రికల్లో ప్రచురించబడ్డా యి.విపంచిక భాగ్యనగర్ తో మాట్లాడినంతసేపు నాకు ఆమె లో భాగ్యనగర్ విజయకుమార్ కన్పించా డంటే అతిశయోక్తి కాదు. ఇది వాస్తవం.ఆల్ ది బెస్ట్ విపంచిక భాగ్యనగర్...

**ఆవునూరి సమ్మయ్య**

## 1.80 కోట్ల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన

### గ్రామాభివృద్ధికై సర్పంచ్ లావుడ్య పూర్ణ వినతి పత్రం



**లక్ష్మీదేవిపల్లి, జూలై 31 (తెలంగాణ వాణి)**



రేగళ్ల పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలోని రేగళ్ల పెద్ద తండా నుండి మునియా తండా వెళ్లే ప్రధాన రహదారిపై రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 0/100 హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గురువారం శంకుస్థాపన చేశారు. రేగళ్ల పెద్ద తండా సర్పంచ్ లావుడ్య పూర్ణ అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్య పూర్ణ మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి సత్కారించారు. అనంతరం గ్రామ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. వినతిపత్రంలో ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన రైతులకు పట్టా హక్కులు కల్పించడం, కేటీపీఎస్, ఎన్ఎండీసీ, నవభారత్ పరిశ్రమల సమీపంలో గ్రామం ఉన్నందున సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం, అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణం, గ్రామంలో డ్రైనేజీల ఏర్పాటు, గట్టుమల్ల ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి మునియా తండా వరకు బీటీ రోడ్డు, ఆశ్రమ హాస్టల్ నుంచి శేఖరం బంజారా రైల్వే స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. రేగళ్ల చెరువు నుంచి కరకవాగు వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు షోల్డర్లలో చెరువు మట్టిని వినియోగిస్తున్నారని, నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, భవిష్యత్తులో రోడ్డు కుంగిపోయే ప్రమాదం ఉందని పేర్కొంటూ సంబంధిత అధికారులతో విచారణ జరిపించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, అన్ని పనులు పూర్తయ్యే వరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దూదియా తండా సర్పంచ్ బానోత్ రమేష్, బాబుజి తండా సర్పంచ్ హాతిరాం, ట్రైబల్ డీఈ శ్రీకాంత్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్ఐ, ఉపసర్పంచ్ సునీత, వార్డు సభ్యులు మోహన్, సీతారాం, నూనావత్ శంకర్, ధారావత్ ధూమ్లు, సీపీఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలి

- **హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**
- **ఎస్ఐఆర్ ప్రక్రియ, ప్రజావాణి,భూ భారతి దరఖాస్తులపై సమీక్ష**

**కరీంనగర్/హుజూరాబాద్: జూలై 31(తెలంగాణ వాణి)**



ప్రజలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని, ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా అందేలా అధికారు లు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. శుక్రవారం హుజూరాబాద్ ఆర్డీవో కార్యాల యాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆమె కార్యాలయ పనితీరు ను పరిశీలించి అధికారుల తో సమీక్ష నిర్వహించారు. ముందుగా కార్యాలయం లోని వివిధ విభాగాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అనంతరం ఆర్డీవో జల కుమారి,తహసీల్దార్ నరేందర్‌తో సమావేశమై డివిజన్ పరిధిలో అమలవు తున్న వివిధ ప్రభుత్వ కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై ఆరా తీశారు. ఇంటింటి సర్వే,దరఖాస్తుల పరిశీలన,ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయా లని ఆర్డీవోకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. దేవిధంగా ప్రజావాణిలో అందుతున్న వినతులు, భూ భారతి-- సాదా బైనామా దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన,పరిష్కార ప్రక్రియ పై వివరాలు అడిగి తెలుసు కున్నారు.అర్హులైన దరఖా స్తుదారులకు ఎలాంటి జాప్యం లేకుండా సేవలు అందేలా చర్యలు తీసుకో వాలని సూచించారు.డివిజన్ పరిధిలో పారిశు ధ్యం, ఆరోగ్య సేవలు, తాగునీటి సరఫరా,వర్షాకా లంలో చేపడుతున్న ముందస్తు చర్యలపై కూడా కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు.సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వ హణపై ప్రత్యేక దృష్టి సారిం చాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికా రులు చిత్తశుద్ధితో పని చే యాలని ఆదేశించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవ హరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

**శంకరపట్నం, జూలై 31 (తెలంగాణ వాణి)**



అడపా దడపా కురిసే తక్కువ వర్షాలకు ఆకర్షితులై రైతు లు అధిక మొత్తంలో వరి పంటలకు వెళ్లకూడదని, తక్కువ కాల పరిమితి, తక్కువ నీటి వినియోగం ఉన్న ఆరు తడి పంటలను పండించాలని మండల వ్యవసాయ అధికారి జి.వెంకటేష్ సూచించారు. శు క్రవారం తాడికల్,కరీం పేట గ్రామాలలో గ్రామ సభలను ఏర్పాటు చేసి రైతులకు ఎల్ నినో నేపథ్యంలో అడపాదడపా కురిసే వర్షాలకు ఆకర్షితులై అధిక మొత్తంలో వరి నాట్లు వేయకుండా ఆరుతడి పంటలైన అయిన పప్పు దినుసులు,నూనె గింజలు, చిరు ధాన్యాలు,కూరగాయ లు వైపు మొగ్గు చూపాలని అన్నారు.వర్షపు నీటిని సంరక్షించుకోవటానికి ఫాం పాండ్స్,ఇంకుడు గుంతలు ఈ జీ ఎస్ ద్వారా వినియో గించుకోవాల సూచించారు. సన్నరకం వరి పంటలను వేసే రైతులు ప్రభుత్వం సూచించిన ఎనిమిది రకాల లోని విత్తనాలను మాత్రమే ఉపయోగించాలని తాము విత్తనాలను కొనుగోలు చేసిన డీలర్ల వద్ద ఆన్లైన్ తప్పకుండా చేయించుకోవా లని లేదంటే సన్న రకాలపై ప్రభుత్వ బోనసులు అందవ ని సూచించారు.నిర్వహ ణ,సాగు యాజమాన్యం తదితర అంశాలపై రైతుల కు వివరించారు.ఈ విష యాలను తమ తోటి రైతులకు తెలపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) ఎన్.శ్రీధర్,తాడికల్ సొసైటీ చైర్మన్ సంపత్, కరీంపేట గ్రామ సర్పంచ్ శ్రీ లత,ఏ ఈ ఓ లు స్రవంతి, ఆరతి,రైతులు పాల్గొనడం పాల్గొన్నారు .

## సేవా పర్వంలో సుదీర్ఘ పాత్ర అభినందనీయం

### ఘనంగా ఉద్యోగ విరమణ

**శంకరపట్నం, జూలై 31 (తెలంగాణ వాణి)**



టీజీఎస్ ఆర్టీసీలో ఉద్యోగ సేవ పర్వంలో సుదీర్ఘ పాత్ర అభినందనీయం, బస్ కండక్టర్ గా ఉద్యోగం చేపట్టి ఆపై పదవి ఉన్నతిలో భాగం గా కంట్రోలర్ గా,టీ ఐ 3 గా సేవలందిస్తున్న శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం గ్రామానికి చెందిన బొంగోని తిరుపతి గౌడ్ శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కరీంనగర్ 2 డిపోలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో సంస్థ ఎండి వై నాగిరెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ గడిచిన కాలం జ్ఞాపకాలు గా,ఎదురొచ్చే కాలాన్ని సంపదగా, కొనసాగుతున్న పయనాన్ని వరంగా భావిం చడమే జీవితమని పంపిన అభినందన పత్రాన్ని డిపో మేనేజర్ చేతుల మీదుగా అందజేసి తిరుపతి దంపతు లకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు.కార్యక్రమంలో తిరుపతి శ్రేయోభిలాషులు, సన్నిహితులు,కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని వారికి శుభాకాంక్ష లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్ర ప్రసాద్,ఉప సర్పంచ్,జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్య క్షుడు ఆకుబత్తిని విజయ కుమార్,టి యు డబ్ల్యూ జే (ఐజేయు రాష్ట్ర ఉపాధ్య క్షులు) ఆంధ్రజ్యోతి డిప్యూ టీ చీఫ్ రిపోర్టర్ బుర్ర సంపత్ కుమార్ గౌడ్,టి యు డబ్ల్యూ జే ఐ ఏ యు (మండల ఉపాధ్యక్షులు) బుర్ర సత్యనారాయణ గౌడ్, గొట్టే అర్జున్,మాజీ సర్పంచ్ దొంగల రాములు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం

**కరీంనగర్:జులై 31 (తెలంగాణ వాణి)**




కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధి లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించిన ఇద్దరు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్ర మం శుక్రవారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది.కరీంనగర్ పోలీసు కమీషనరేటు కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కె.కరుణాకర్, కొత్తపల్లి హెడ్ కానిస్టేబుల్ టి.జగన్ మోహన చారిలు పదవీ విరమణ పొందారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై,పదవీ విరమణ పొందిన అధికా రులను ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో అడిషనల్ డిసీపీ మాట్లాడుతూ,అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయ వంతంగా,నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయ మని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని,ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు.పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచిం చారు.అడిషనల్ డీసీపీ స్వయం గా పదవీ విరమణ పొందిన ఇద్దరికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించా రు.వారికి జ్ఞాపికలను అందజేసి,వారి భవిష్యత్తు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (సంక్షేమం) కిరణ్ కుమార్ కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ మరియు ఇతర అధికారు లు,సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులర్పించిన జంగా రాఘవరెడ్డి



**నర్సంపేట/నల్లబెల్లి:జులై 3 (తెలంగాణ వాణి)**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి దాత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్ర వేసి, ప్రజాసేవనే పరమావధిగా భావించి జీవితాంతం ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణవార్త అత్యంత బాధాకరమని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జంగా రాఘవరెడ్డి, అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొని వారికి ఘనంగా నివాళులర్పించారు. భౌతిక కాయంపై పూలమాల వేసి అశ్రు నయనాలతో నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ జంగా రాఘవరెడ్డి కుటుంబానికి మరోసారి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు

## గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ హేమంత్

**ములుగు, జూలై 31 (తెలంగాణ వాణి):**



ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా గోదావరిలో నీటిమట్టం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు.గోదావరి, వాగులు, చెరువుల వద్దకు వెళ్లవద్దని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని కోరారు. శుక్రవారం మధ్యాహ్నం రామన్నగూడెం వద్ద గోదావరి నీటిమట్టం 75.47 అడుగులకు చేరి రెండో ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటిందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్‌ఫ్రీ నంబర్ 1800-425-7109కు సమాచారం ఇవ్వాలని, జిల్లా యంత్రాంగం 24 గంటలు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.



## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

### విద్యార్థులను అభినం దించిన ప్రిన్సిపల్ డాక్టర్ సి శోభారాణి

**కామారెడ్డి/సదాశివనగర్:జులై 31 (తెలంగాణ వాణి)**

కామా రెడ్డి జిల్లా సదాశివానగర్ మండల్ మరకలు గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల.మై భారత్ పోర్టల్ ఆధ్వర్యంలో. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల లో భాగంగా నిర్వహించిన. కామారెడ్డి జిల్లా స్థాయి పోటీలలో కళాశాల విద్యా ర్థినులు విశిష్ట ప్రతిభ కనబ రిచి.బహుమతులు సాధిం చారు.డ్యాన్స్ లో శ్రావ్య అండ్ గ్రూప్ ప్రథమ బహుమతి,నినాద రచన లో కె.మానస ద్వితీయ బహుమతి,భార్గవి తృతీయ బహుమతి మరియు కవితా రచన లో ప్రశర్స ద్వితీయ బహుమతి, వక్తృత్వ పోటీ లో రాజ భవాని --ద్వితీయ బహుమతి,గాన పోటీ లో కె. సుప్రియ తృతీయ బహుమతి లు సాధించారు ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.శోభా రాణి విజేతలను అభినం దించి,ఇలాంటి పోటీలలో మరింత ఉత్సాహంగా పాల్గొని.కళాశాలకు మరిన్ని విజయాలు తీసుకురావా లని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రకళ సభ్యులు మౌనిక,యువరాణి,కృష్ణ వేణి,కళాశాల అధ్యాపకులు విజేతలను అభినందిస్తూ వారి భవిష్యత్తులో మరిన్ని విజయ ాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్ది పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్



**నర్సంపేట జూలై 31(తెలంగాణ వాణి ప్రతినిధి)**

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం, నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భ ంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీతో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ పార్టీలో చేరి వరంగల్ జిల్లాలో ఉద్యమ నేతగా విశేష గుర్తింపు పొందిన పెద్ది సుదర్శన్ రెడ్డి ఇలా గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా మరియు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలో తృటిలో తప్పిన భారీ ప్రమాదం

చేర్యాల : చేర్యాల పట్టణంలోని ఆకునూరు రహదారిపై శు క్రవారం పెట్రోల్ లోడుతో వెళ్తున్న ట్యాంకర్ ఇంటివైపు ఒరిగిపోవడంతో తృటిలో భారీ ప్రమాదం తప్పింది. జనావాసాల మధ్య ఈ ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్థానికుల వివరాల ప్రకారం, చేర్యాల నుంచి ఆకునూరు వైపు వెళ్తున్న పెట్రోల్ ట్యాంకర్ ఒక్కసారిగా అదుపు తప్పి పక్కనున్న ఇంటి వైపు ఒరిగింది. అయితే అదృష్టవశాత్తూ ట్యాంకర్ పూర్తిగా బోల్తా పడకుండా అక్కడే నిలిచిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం, అంగడి బజారు నుంచి ఆకునూరు మీదుగా హుస్నాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో అధ్వాన్నంగా మారిందని, వం దారుణంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## జిల్లా జైలును సందర్శించిన ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, జూలై 31 (తెలంగాణ వాణి):**
సెక్యూరిటీ రివ్యూ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదిలాబాద్ జిల్లా జైలును సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఖైదీల బ్యారక్‌లు, ఆసుపత్రి, వంటశాల, పరిపాలనా విభాగాలు, ప్రహరీ గోడలు, వాచ్ టవర్లను తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలు పటిష్టంగా ఉండేలా అధికారులకు సూచించారు. అనంతరం జైలు అధికారులతో సమీక్ష నిర్వహించి ఖైదీల సంక్షేమం, వైద్య సేవలు, పునరావాస కార్యక్రమాలు, పెరోల్ దరఖాస్తుల పరిశీలనపై చర్చించారు. జైలు భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఖైదీల సంస్కరణ, పునరావాసానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఎల్. జీవన్ రెడ్డి, వెంకట నరసయ్య, జైలు ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ పి. గోపిరెడ్డి, జైలర్ ఎన్. చంద్రశేఖర్, సీఐ కె. నాగరాజు, ఆర్ఐ డి. వెంకటి, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి: కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, జూలై 31 (తెలంగాణ వాణి):**
జిల్లాను హెచ్ఐవీ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్ఐవీ నియంత్రణ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవీ, సిఫిలిస్, హెపటైటిస్–బి పరీక్షలు నిర్వహించాలని, బాధితులకు ఉచిత ఏఆర్‌టీ మందులు అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ టెస్టింగ్ సేవలను విస్తరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే '95–95–95' లక్ష్య సాధనకు కృషి చేయాలని, హెచ్ఐవీ బాధితుల గోప్యతను కచ్చితంగా పరిరక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పి.సాధన, అదనపు డీఎంహెచ్ఓ డా.ఈశ్వర్ రాజ్, ఏఆర్‌టీ వైద్యురాలు డా.పద్మిని ప్రియదర్శిని, డీఏఎ సీయూ, ఐసీటీసీ , డీఎస్ఆర్‌సీ, ఏఆర్‌టీ, టీఐ, ఎల్‌డబ్ల్యూఎస్, సీఎస్సీ, మాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో 'తడి చెత్త--పొడి చెత్త' అవగాహన కార్యక్రమం




**ఎల్లారెడ్డి, జూలై 31 (తెలంగాణ వాణి)**
: ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా 'తడి చెత్త--పొడి చెత్త' వేరు చేసే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ఇంటింటికీ వెళ్లి చెత్తను వేర్వేరుగా అందించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మాట్లాడుతూ పరిశుభ్రమైన పట్టణ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. తడి చెత్తతో సేంద్రీయ ఎరువులు, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, కౌన్సిలర్ గఫర్, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, వార్డ్ కౌన్సిలర్ గఫర్, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మందమర్రి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఏసిపి

**మందమర్రి జులై 31 (తెలంగాణ వాణి)**



వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం మందమర్రి పోలీస్ స్టేషన్‌ను బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, స్టేషన్‌లోని వివిధ రకా కీలక రికార్డులు, శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిర్యాదులు,కేసులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని, సీసీటీఎన్ఎస్‌లో నమోదులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచి ంచారు. కోర్టులతో సమన్వయంతో పనిచేసి ఎక్కువ కేసుల్లో శిక్షలు అమలయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. బాధితులకు రక్షణ, భద్రత కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి,భాధ్యతని పేర్కొన్నారు.సిబ్బంది విధులను నిరంతరం పర్యవేక్షిస్తూ,వారు సమర్థవంతంగా పనిచేసేలా వారి నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై నేరాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ తనిఖీలో మందమర్రి సీఐ పి. రమేష్,ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మందమర్రిలో ఘనంగా ఉధమ్ సింగ్ వర్ధంతి



**మందమర్రి, జూలై 31 (తెలంగాణ వాణి):**
స్వాతంత్ర్య సమరయోధుడు ఉధమ్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని మందమర్రిలో మాజీ ఆర్మీ జవాన్, ఎస్అండ్‌పీసీ ఉద్యోగి రాజేష్ పివ్ హాల్, రాణి పివ్ హాల్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉధమ్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జలియన్‌వాలా బాగ్ హత్యాకాండకు ప్రతీకారంగా మైఖేల్ ఓ'డయ్యర్‌ను హతమార్చిన ఉధమ్ సింగ్ దేశభక్తిని భావితరాలకు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఆషాఢ మాసంలో గ్రామదేవతలకు పూజించేది " ఊర పండుగ "

### ఖిల్లా నుంచి దుబ్బ వరకు రూట్ మ్యాప్
### పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...

**నిజామాబాద్ జులై 31: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఆషాడ మాసంలో గ్రామదేవతలను ప్రత్యేకంగా పూజించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ రోజును ఇందూరులో ఊరపండగ గా నిర్వహిస్తామని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని ఖిలా వద్ద గల అమ్మవార్ల గద్దె నుంచి గాజులపేట్, పెద్ద బజార్ మీదుగా వెళ్లే అమ్మవార్ల రూట్ మ్యాప్ ను శుక్రవారం పరిశీలించారు. అలాగే మామిడి చెట్టుతో నిష్ఠగా చేసే దేవుళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ నెల 2న ఇందూరులో సర్వసమాజ్ ఆధ్వర్యంలో ఊరపండగ ఘనంగా నిర్వహిస్తున్నారని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తి చేస్తున్నారన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో



పెట్టుకొని గద్దెను శ్రీ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అదనపు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా గద్దె ఎత్తును కూడా పెంచినట్లు తెలిపారు. అలాగే గాజుల పేట లో "సరి" వద్ద ఎటువంటి తోపులాట జరగకుండా పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆషాఢ మాసంలో తెలంగాణలో బోనాల పండుగ సాంప్రదాయంగా వస్తుందని గుర్తు చేశారు. ఇందూరులో అన్ని కుల సంఘాలు ఐక్యంగా నిర్వహించుకునే అతిపెద్ద పండగ ఊర పండగ అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామదేవతలను కొలిచే సంప్రదాయం ఇందూరులో మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో సర్వసమాజ్ కమిటీ ప్రతినిధులు బంటు రాజేశ్వర్, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మల్కాయి మహేందర్, జగదీష్ కులకర్ణి, బంటు రాము, పసునూరి రాము, బెల్లాల్ శశాంక్, వైష్ణవి సుధా, కల్పే అర్చనా చిరంజీవి, జ్యోతి మురళి, ప్రసూన శ్రీనివాస్, ప్రీతి ప్రవీణ్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, ప్రసన్న శ్యామల సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కన్నపేట ఏఐవైఎఫ్ అధ్యక్షులుగా గణేష్, కార్యదర్శిగా చిరంజీవి ఎన్నిక

**హుస్నాబాద్ జులై 31 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ లోని అనబేరి సింగిరెడ్డి అమరులభవన్ లో నిర్వహించినహుస్నాబాద్, అక్కన్నపేట మండలాల మహాసభ లో భాగంగా అక్కన్నపేట మండల ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. అధ్యక్షులుగా భూక్య గణేష్, కార్యదర్శిగా మేడబోయిన చిరంజీవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా లోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం అక్కన్నపేట మండలం అని అనేక సమస్యలు నెలకొన్నాయని, పల్లెల్లో, తండాలలో మద్యం, గుట్కాలు,గంజాయి లేని సమాజం కోసం యుద్ధం చెయ్యడమే మా లక్ష్యం గా పనిచేస్తామని ,విద్యార్థులను, యువకులను కూడగట్టి మద్యం, గంజాయి కి వ్యతిరేకంగా మండల వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ ఎన్నిక కు సహకరించి ఏఐవైఎఫ్ మండల కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన యువజన నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ మా ఎన్నిక పట్ల ప్రత్యక కృషి చేసిన సీపీఐ సీనియర్ నేతమాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి,ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సీపీఐ




హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపే మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, బిచ్చాల శ్రీనివాస్ మండల మహా సభలో మా ఎన్నిక కు సహకరించిన ప్రతీ ఒక్కరికీ మీడియా, పత్రిక సోదరులకు పేరు పేరున ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు.

## తలసేమియా బాధితులకు పెన్షన్ నిర్ణయంపై హర్షం

**మందమర్రి, జూలై 31 (తెలంగాణ వాణి):**



తలసేమియా బాధితులకు ఆగస్టు 15 నుంచి పెన్షన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ స్వాగతించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా తలసేమియా బాధితుల కోసం చేసిన పోరాటం ఫలించిందని, ఈ నిర్ణయం వందలాది నిరుపేద కుటుంబాలకు ఊరటనిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు బాధిత కుటుంబాలు కాసర్ల శ్రీనివాస్‌ను అభినందించాయి.

# శ్రీరాములపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**ఇల్లంతకుంట, జూలై 31 (తెలంగాణ వాణి):**
బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీరాములపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. లక్ష్మీనరసింహ లూమినస్ హాస్పిటల్ వైద్యులు గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరంలో షుగర్, రక్తపోటు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలు తగినంత మంచినీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బాలవికాస్ సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్లు సుమలత, స్వాతి, ఆసియా, హనుమకొండ లక్ష్మీనరసింహ లూమినస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సంకీర్తన, పీఆర్‌వో బిక్షపతి, సంపత్ రెడ్డి, రాజేష్, సిబ్బంది ప్రసన్న, భారతి,



కృష్ణవేణి, గ్రామ ఉపసర్పంచ్ ఇంగ్లే లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి సుమలత, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి గొడుగు మానసతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థిని ఫిర్యాదుతో స్పందించిన మున్సిపాలిటీ



**భైంసా, జూలై 31 (తెలంగాణ వాణి):**
న్యూ సంతోష్ మాత కాలనీలో రహదారులు, వీధి దీపాల సమస్యలపై విద్యార్థిని శ్రీదేవిక సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో మున్సిపల్ చైర్మన్ తుమ్మోల్ల దత్తాత్రి కాలనీని సందర్శించి సమస్యలను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడిన చైర్మన్ త్వరలోనే గ్రావెల్ రోడ్డు నిర్మాణంతో పాటు వీధి దీపాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విద్యార్థిని శ్రీదేవికను కాలనీవాసులు అభినందించారు.



## కల్లూరు లో-లెవెల్ బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల రూరల్, జూలై 31 (తెలంగాణ వాణి):**
భారీ వర్షాలతో దెబ్బతిన్న కల్లూరు గ్రామంలోని లో–లెవెల్ బ్రిడ్జిని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డా. సంజయ్ పరిశీలించారు. ప్రజలకు శాశ్వత పరిష్కారం కోసం హై–లెవెల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని అధికారులను కోరారు. మిషన్ భగీరథ పైపులు దెబ్బతినడంతో నిలిచిపోయిన తాగునీటి సరఫరాను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని సూచించారు.

## భారీ వర్షాలకు కూలిన పెంకుటిల్లు సందర్శించిన ఎంపీడీవో



**మల్లాపూర్:జూలై31(తెలంగాణవాణి)**
మండలంలోని పాతదామరాజుపల్లిలో గత రెండు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు పెంకుటిల్లులు కూలిపోగా శుక్రవారం మల్లాపూర్ ఎంపీడీవో శ్రీకాంత్ మందపల్లి బాలకిషన్, ధర్మరాజుల ఇళ్లను సందర్శించాడు. ఈసందర్భగా ఎంపీడీవో మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారాన్ని అందించేందుకు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. అనంతరం పాత దామరాజుపల్లి శివారులోని గోదావరి నదిని సందర్శించారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి సౌజన్య, రోండ్ల రాజారెడ్డి పంచాయతీ పాలక వర్గం ఉన్నారు.

## బసంతాపురంలో భూమి సర్వేను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**రాజపేట, జూలై 31 (తెలంగాణ వాణి):**
రాజపేట మండలం బసంతాపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన భూమి సర్వే కార్యక్రమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే ప్రక్రియను పరిశీలించి, భూ సర్వే వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.





## పెద్ది సుదర్శన్ రెడ్డికి బీఆర్ఎస్ నేతల నివాళి

**హుస్నాబాద్, జూలై 31 (తెలంగాణ వాణి):**
మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ ప్రజలకు తీరని లోటని హుస్నాబాద్ బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ప్రజాసేవలో విశిష్ట సేవలు అందించారని కొనియాడుతూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోత్ బీలు నాయక్, పెంద్యాల అయిలయ్య, చిత్తారి శ్రీనివాస్, యాస శ్రీనివాస్, అయిలేని గాల్ రెడ్డి, పాక శ్రీనివాస్,ఇరుగు రమేష్, మార్క శ్రీనివాస్, సత్యం నాయక్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

సుదర్శన్ రెడ్డి



**నిర్మల్, జూలై 31 (తెలంగాణ వాణి)**
: భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. నిర్మల్‌లో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు పంట మార్పిడి విధానాలు పాటించాలని, వరికి బదులుగా ఆయిల్‌పామ్, కంది, నువ్వులు వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతు చేయాలని, ప్రాజెక్టుల నీటి నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, జిల్లాలో కురిసిన వర్షాలతో ప్రాజెక్టులు, చెరువులు నిండాయని, దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రైతులకు పంట మార్పిడిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తోందని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో వర్షాభావం 38 శాతం నుంచి 6 శాతానికి తగ్గిందని, ఈ ఏడాది 5.93 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే కంది సాగు విస్తీర్ణం పెరిగిందని, సాత్నాల, మత్తడి వాగు ప్రాజెక్టుల నీటి నిల్వలు వ్యవసాయం, తాగునీటి అవసరాలకు ఉపయోగపడనున్నాయని వివరించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు, డీఆర్వో, డీఎస్పీతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్ట్ ను పరిశీలించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, జూలై 31 (తెలంగాణ వాణి):**
జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. ప్రాజెక్టును సందర్శించి నీటి మట్టం, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో వివరాలను పరిశీలించిన ఆయన, అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. దిగువ ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, ప్రాజెక్టు వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఖానాపూర్‌లో వర్షాలకు దెబ్బతిన్న రహదారిని పరిశీలించి, వసతి గృహ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అంతరాయం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక, నీటిపారుదల శాఖ అధికారులు జగదీష్, రాజేంద్ర ప్రసాద్, ప్రవీణ్ కుమార్, వీరన్న, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహశీల్దార్లు ఖాజా మొయినుద్దీన్, సుజాత, , ఎంపీడీఓ రాధా రాథోడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో మెప్మా పీడీ ఆకస్మిక తనిఖీ



**జమ్మికుంట, జూలై 31 (తెలంగాణ వాణి):**
జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతాల్లో మెప్మా సంఘాలు నిర్వహిస్తున్న పాఠశాల యూనిఫాం కుట్టు కేంద్రాలను మెప్మా పీడీ స్వరూప రాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూనిఫాంల కుట్టులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని టైలర్లకు సూచించారు. ఆగస్టు 10లోగా అన్ని పాఠశాలలకు యూనిఫాంల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మెప్మా కార్యక్రమాల పురోగతిపై ఆర్పీలు, ఓబీలతో సమీక్ష నిర్వహించి, పెండింగ్ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ శ్రీవాణి, టీఎల్ఎఫ్ ఓబీలు గీత, జ్యోతి, సీఎల్ ఆర్పీలు జ్యోతి, మంజుల, విజయ, అభేదభాను, మాలతి, సంధ్య, ఉమ, శిరీష, శ్రీదేవి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా అచీవర్స్ డే వేడుకలు

## శాకాంబరి ఉత్సవాల్లో పాల్గొన్న రఘునాథ్ యాదవ్





**హైదరాబాద్, జూలై 31 (తెలంగాణ వాణి)**
: శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండా డివిజన్ శ్రీరామ్‌నగర్ కాలనీలోని శ్రీ సీతారామస్వామి దేవాలయంలో జరిగిన శాకాంబరి ఉత్సవాల్లో యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్, రాజమోహన్ రావు, ఓబుల్ రెడ్డి, నాగరాజు యాదవ్,వెంకటేశ్వర్లు, వెంకటరామయ్య, అనంత రెడ్డి, సన్నీ యాదవ్ ఇతర కమిటీ సభ్యులు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పెన్‌డౌన్‌లో పాల్గొన్న ఉపాధి హామీ ఉద్యోగులు



**నాగిరెడ్డిపేట, జూలై 31 (తెలంగాణ వాణి):**
ఉపాధి హామీ ఉద్యోగులు శుక్రవారం పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహించి తమ సమస్యల పరిష్కారం కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి గౌరవ వేతనం కల్పించాలని ఏపీవో సక్కుబాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 20 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు.తర కమిటీ సభ్యులు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ సంతాపం

### బిఆర్ఎస్ పార్టీ బలోపేతంలో ఆయన సేవలు చిరస్మరణీయం

**పటాన్ చెరు, జూలై 31, (తెలంగాణ వాణి)**



నర్సంపేట మాజీ శాసన సభ్యులు, తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం పట్ల పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజలకు అంకిత భావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండి పోతారని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం బిఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ రాజకీయాలకు తీరని లోటని పేర్కొన్న ఎమ్మెల్యే జిఎంఆర్.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## స్థంబంపల్లి పెద్దచెరువును పరిశీలించిన కలెక్టర్



**జగిత్యాల, జూలై 31 (తెలంగాణ వాణి):**
భారీ వర్షాల నేపథ్యంలో వెల్గటూరు మండలం స్థంబంపల్లి పెద్దచెరువును జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. చెరువు కట్ట భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం చెరువుకు ఎలాంటి ముప్పు లేదని పేర్కొంటూ, భవిష్యత్తులో శాశ్వత రక్షణ చర్యల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, డీఈఈ, ఏఈఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సాదుల్లా కుటుంబానికి రూ.51 వేల ఆర్థిక సాయం....



**ఇబ్రహీంపట్నం జులై 31( తెలంగాణ వాణి విలేకరి )**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోనిగోధూర్ గ్రామానికి చెందిన ఎం.డి. సాదుల్లా ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న పదో తరగతి సహపాఠులు మానవత్వాన్ని చాటుకున్నారు. తమ వంతుగా తలా కొంత మొత్తం విరాళంగా అందించి మొత్తం రూ. 51,000 సేకరించారు. సేకరించిన మొత్తాన్ని సాదుల్లా కుమార్తె పేరుతో పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించి, గ్రామ సర్పంచ్ బండి రాజేష్, ఉపసర్పంచ్ ఓంకారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆ డిపాజిట్‌కు సంబంధించిన చెక్కును సాదుల్లా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సాదుల్లా కుటుంబానికి అండగా నిలిచిన సహపాఠుల సేవాభావాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి రాజేష్, ఉపసర్పంచ్ ఓంకారి లక్ష్మణ్, క్లాస్ మెంట్ సాత్పడి శ్రీనివాస్, శ్రీధర్,రమేష్,శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

### విజేతలకు నియామక పత్రాల అందజేత

**పటాన్ చెరు, జూలై 31, (తెలంగాణ వాణి)**
హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, ప్రాంగణ నియామకాలు, ఉన్నత విద్యలో విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలను గుర్తిస్తూ, శుక్రవారం అచీవర్స్ డే 2026ను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంది. వృత్తి మార్గదర్శక కేంద్రం (కెరీర్ గైడెన్స్ సెంటర్ -- సీజీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం, విద్యా నైపుణ్యం, పరిశ్రమకు సన్నద్ధత, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి పట్ల విశ్వవిద్యాలయానికి ఉన్న బలమైన నిబద్ధతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా, 2026లో గ్రాడ్యుయేట్ అయ్యే బ్యాచ్ కు సంబంధించిన ప్రాంగణ నియామక ఫలితాలను గీతం ప్రకటించింది. జూలై 2026 నాటికి, ప్రాంగణ నియామకాలను ఎంచుకున్న 1,347 మంది విద్యార్థులలో 771 మంది (60 శాతం) ప్లేస్ మెంట్లు సాధించారు. విశ్వవిద్యాలయంలోని ఏడు స్కూళ్లలో 324 ప్రముఖ నియామక సంస్థల ద్వారా వెయ్యికి పైగా ఉద్యోగ ఆఫర్లు అందించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) 97.5 శాతం ఓవరాల్ ప్లేస్ మెంట్ రేటుతో అగ్రగామిగా నిలిచింది. ఇది అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో వంద శాతం, పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో 95.8 శాతం ప్లేస్ మెంట్లను సాధించింది. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ) కూడా వంద శాతం ప్లేస్ మెంట్లను నమోదు చేసింది. స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులు 6.94 లక్షల వార్షిక ప్యాకేజీతో అత్యధిక సగటును సాధించగా, గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ 544 ఉద్యోగ ఆఫర్లతో, 443 మంది విద్యార్థుల ప్రాంగణ నియామకాలతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ సీజన్ లో





అత్యధికంగా 16 లక్షల రూపాయల వార్షిక జీతం ప్యాకేజీని గీతం విద్యార్థులు సాధించారు. ఈ కార్యక్రమానికి పీడబ్ల్యూసీ ఏసీ డైరెక్టర్ అండ్ చీఫ్ ఆపరేషన్స్ లీడర్ (టాక్స్) జీ.టీ. కృష్ణ చైతన్య, టీసీఎస్ ప్రాంతీయ అధిపతి (అకడమిక్ అలయన్సెస్) రిచర్డ్ కింగ్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నిరంతర అభ్యాసం, ఆవిష్కరణ, వృత్తిపరమైన నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులను వారు ప్రోత్సహించారు. విజేతలకు కెరీర్ ఫుల్ ఫిల్ మెంట్ సర్టిఫికెట్లను అందజేశారు. తొలుత, స్వాగతోపన్యాసంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు మాట్లాడుతూ, "గీతం విద్యా ప్రమాణాలు, కెరీర్-సిద్ధత కార్యక్రమాలపై పరిశ్రమకు ఉన్న నిరంతర విశ్వాసాన్ని ఈ ఏడాది ప్లేస్ మెంట్ సీజన్ ప్రతిబింబిస్తోంది. వెయ్యికి పైగా ఉద్యోగ ఆఫర్లు, 16 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీతో, మా విద్యార్థులు పోటీతో కూడిన ప్రపంచ ఉద్యోగ మార్కెట్ లో రాణించగల తమ సామర్థ్యాన్ని మరోసారి ప్రదర్శించారు. పరిశ్రమ భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి, మా విద్యార్థులకు మరిన్ని కెరీర్ అవకాశాలను కల్పించడానికి మేము కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. విజేతలైన జి.సృజన్ (సీఎస్ఈ), డి.వీణాశ్రీ (సీఎస్ఈ-ఏఐఎంఎల్), ఇ.జె.సంఘమిత్ర (ఈఈసీఈ), నిహారిక నోముల (ఎంబీఏ), పమిశెట్టి ప్రేమ్ కుమార్ (ఎమ్మెస్సీ డేటా సైన్స్) తమ ప్లేస్ మెంట్ అనుభవాలను, విజయ గాథలను పంచుకున్నారు. తల్లిదండ్రుల తరపున జి.సృజన్ తండ్రి ఎన్.వి. శ్రీనివాస్ స్వరూప్, విశ్వవిద్యాలయ విద్యా వ్యవస్థను, కెరీర్ మార్గదర్శకత్వాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, అధ్యాపక సభ్యులు, విభాగాధిపతులు, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు తదితరులు హాజరయ్యారు. వీరిలో డాక్టర్ రమేష్ వడ్డి, ప్రొఫెసర్ జి.శివకుమార్, డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, డాక్టర్ మోతహర్ రెజా, డాక్టర్ బందన్ కుమార్ మిశ్రా, డాక్టర్ శామ్యూల్ థరు, కెరీర్ గైడెన్స్ సెంటర్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఎడ్విన్ ఆంథోనీ, డైరెక్టర్ డాక్టర్ కె.మమత కూడా ఉన్నారు.

## పదవీ విరమణ సందర్భంగా దామెర సుధాకర్‌కు ఘన సన్మానం



**జమ్మికుంట, జూలై 31 (తెలంగాణ వాణి):**
జమ్మికుంట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్ పదవీ విరమణ సందర్భంగా ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. నాలుగు దశాబ్దాల విద్యా సేవలకు గుర్తింపుగా సహచర ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సామాజిక నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి మాట్లాడుతూ, దామెర సుధాకర్ విద్యా రంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## వర్షం ధాటికి కూలిన ఇండ్లు.. పరిశీలించిన- ఎంపీడీఓ



**ధర్మారం, జూన్ 31 (తెలంగాణ వాణి )**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని చామనపల్లి గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామంలోని పలువురి ఇండ్లు కూలిపోగా శుక్రవారం స్థానిక ఎంపీడీవో వేముల సుమలత చామనపల్లి గ్రామాన్ని శుక్రవారం సందర్శించి కూలిన ఇండ్లను పరిశీలించారు. అంతకు ముందు స్థానిక సర్పంచి వేముల సుమలత నాగరాజు నిర్వాసితులకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో తాత్కాలిక పునరావాసం కల్పించారు. అనంతరం ఇట్టి విషయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి చేరవాణి ద్వారా సమాచారం అందించారు.

## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి: బీసీ యువజన సంఘం



**కోరుట్ల రూరల్, జూలై 31 (తెలంగాణ వాణి):**
విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి, పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని కోరుతూ బీసీ యువజన సంఘం నాయకులు కోరుట్ల ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి షికారి గోపికృష్ణ మాట్లాడుతూ, రూ.8 వేల కోట్ల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేసి, 14 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త విధానాలతో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా పాత విధానాన్నే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ సీనియర్ నాయకులు నిమ్మల రంజిత్ కుమార్ సురేందర్ పట్టణ అధ్యక్షులు ఏనుగందుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నత్తనడకన టోల్ గేట్ పనులు, వర్షంలో నరక యాతన పడుతున్న వాహనదారులు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకోవాలి.**

**హుస్నాబాద్ జూలై 30(తెలంగాణ వాణి ఆర్ సి)**
ఎల్కతుర్తి-సిద్దిపేట మధ్య నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి 765జీ పనుల్లో భాగంగా హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామ శివారులో టోల్ గేట్ నిర్మాణం నత్తనడకన సాగుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా టోల్ గేట్ వద్ద పనులు ఇంకా పూర్తికాకపోవడం, ప్రత్యామ్నాయంగా వేసిన తాత్కాలిక రోడ్డు నాసిరకంగాఉండటంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ మార్గం పూర్తిగా దెబ్బతింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం టోల్ గేట్ లేదా కల్వర్టుల నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పక్కనే నాణ్యమైన తాత్కాలిక రహదారిని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ మాత్రం ఆ నిబంధనలు అమలు కాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మట్టితో వేసిన తాత్కాలిక రోడ్డు వర్షాలకు గుంతలమయంగా మారి, వాటిలో నీరునిలిచిపోవడం తో ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు ప్రమాదకర పరిస్థితుల్లోప్రయాణించాల్సి వస్తోంది. ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ మార్గంలోప్రయాణిస్తున్నప్పటికీ అధికారులు పరిస్థితిని పట్టించుకోకపోవడంపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనులు నత్తనడకనసాగుతుంటే సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ ఎందుకు చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. కాంట్రాక్టర్ పనితీరుపై చర్యలు తీసుకోకుండా అధికారులు ఎందుకుమౌనంవహిస్తున్నారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితిపై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి టోల్ గేట్ నిర్మాణ





పనులను వేగవంతం చేయాలని, తాత్కాలికరోడ్డుపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు,వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రత కంటే పనుల ఆలస్యం, అధికారులు నిరక్ష్యమే ముఖ్యమా అని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకుని, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా రహదారినిఅందుబాటు లోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

## నాగిరెడ్డిపల్లిలో బోనాల సంబరాలు



**జహీరాబాద్/కోహిర్: జూలై 31(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపల్లిలో దుర్గామాతతో పాటు గ్రామదేవతలకు ఆషాఢ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుళ్లు, పోతురాజుల నృత్యాలతో వాతావరణం భక్తిమయమైంది. గ్రామ ప్రజలు సుభిక్షం కోసం ప్రార్థించారు. వర్షం కురవడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.




## జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్‌లో 38 అంశాలకు ఏకగ్రీవ ఆమోదం

**జమ్మికుంట, జూలై 31 (తెలంగాణ వాణి)**
: జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మొత్తం 38 అభివృద్ధి, పరిపాలనా అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ముఖ్యంగా డ్రైనేజీ, కల్వర్టుల నిర్మాణం, తాగునీటి లీకేజీల మరమ్మతులు, వాహనాలు, జేసీబీ, ట్రాక్టర్ మరమ్మతులు, వినాయక నిమజ్జన ఏర్పాట్లు, రోడ్ల గుంతల పూడ్చివేత, సీసీ కెమెరాలు, ఇంటర్‌కామ్ ఏర్పాటు, జాతీయ జెండా స్థంభం మరమ్మతులు, వీధి దీపాల సామగ్రి కొనుగోలు, మొక్కల నాటకం తదితర అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ జావిద్, మున్సిపల్ కౌన్సిలర్లు, మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ వికాస్, జేఏఓ రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ దుర్గారెడ్డి

**కంగ్టి, జూలై 31 (తెలంగాణ వాణి):**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ దుర్గారెడ్డి సూచించారు. తడి చేతులతో విద్యుత్ స్విచ్‌లు తాకవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇసుక బస్తాలతో జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని సూచించారు. చెట్లు, విద్యుత్ స్తంభాల కింద నిలవొద్దని, మరిగించిన లేదా ఫిల్టర్ చేసిన నీరే తాగాలని, నిల్వ ఆహారం తీసుకోకుండా వేడి ఆహారం మాత్రమే తినాలని తెలిపారు. జలుబు, జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని, పంటలు, పశువుల భద్రతపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 108, 1070 నంబర్లను సంప్రదించాలని, వృద్ధులు, చిన్నారులకు పరస్పరం సహాయం అందించాలని ఎస్ఐ కోరారు.

## పెద్దమ్మ ఆలయంలో 77వ శుక్రవారం అన్నప్రసాద వితరణ



**వీణవంక, జూలై 31 (తెలంగాణ వాణి):**
వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 77వ శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తాటిపెల్లి అజయ్ జన్మదినం సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆలయంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి మోదుగాకుల విస్తార్లలో భోజనం వడ్డిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్రె స్వామి, నిమ్మల మల్లన్న, ఈసంపెల్లి సాయికుమార్, దూలం వెంకటేష్, నిమ్మల రమేశ్, 9వ వార్డు సభ్యులు గంధం ప్రశాంత్, దూలం సురేష్, కొలిపాక ఎల్లయ్య, అమ్మ ఫౌండేషన్ సభ్యులు కాంతాల సంపత్ రెడ్డి, కర్రె వెంకటస్వామి, ఆలయ పూజారి నిమ్మల సదయ్య, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## 29 మందికి కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**కోరుట్ల రూరల్, జూలై 31 (తెలంగాణ వాణి):**
కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో కోరుట్ల మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు రూ.29.03 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జ్యోతి విద్యాలయంలో ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



**శేరిలింగంపల్లి, జూలై 31 (తెలంగాణ వాణి)**
: బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని జ్యోతి విద్యాలయ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన 'జ్ఞాన సేతు' సైన్స్ ఎగ్జిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంది.విద్యాంజలి స్కూల్ ప్రిన్సిపాల్ బాల త్రిపుర సుందరి, గీతం యూనివర్సిటీ అధ్యాపకులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు విజ్ఞానం, సాంకేతికత, రోబోటిక్స్, పర్యావరణం, వ్యవసాయం, గణితం, భాషలు తదితర అంశాలపై రూపొందించిన నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను అభినందించిన అతిథులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి మాట్లాడుతూ, ఇలాంటి ఎగ్జిబిషన్‌లు విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు

**ధర్మారం, జులై 31 (తెలంగాణ వాణి )**



ధర్మారం మండల కేంద్రానికి చెందిన బత్తిని సంతోష్ గురువారం తన స్నేహితులతో కలిసి కారులో కరీంనగర్ వెళుతున్న క్రమంలో ఎర్రగుంటపల్లి గ్రామంలో కారు చెట్టును ఢీకొనగా బత్తిని సంతోష్ 17 సం "అనే యువకుడు తీవ్ర రక్త గాయాలు కాగా అతన్ని స్థానికులు కరీంనగర్ లోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. సంతోష్ కు తీవ్ర రక్త గాయాలు కాగా ఆయన పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారింది. ఆయన చికిత్స కోసం భారీ మొత్తంలో ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పగా కుటుంబ సభ్యులు తమ వద్ద ఉన్న మొత్తం డబ్బులు ఇప్పటికే వైద్య చికిత్స కోసం ఖర్చు చేశారు. అయినప్పటికీ తదుపరి చికిత్స కొనసాగించడానికి పెద్ద మొత్తంలో డబ్బు అవసరం కాగా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సంతోష్ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## ఇద్దరు వ్యక్తులకు మూడేళ్ల జైలు శిక్ష

### 10వేల200 జరిమాన

**ధర్మారం, జులై 31 (తెలంగాణ వాణి)**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన మేకల మల్లయ్య అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన మినిగు మల్లేష్, మీనుగు చంద్రయ్య అను ఇద్దరూ వ్యక్తులు పాత గొడవలు దృష్టిలో పెట్టుకొని మల్లయ్య ను ఇనుప బకెట్ తో కొట్టగా అప్పటి ఎస్సై కే ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ దకాలు చేశారు . ఇట్టి కేసు విషయంలో శుక్రవారం నంది మేడమ్ జూనియర్ సివిల్ జడ్జ్ సాక్షులను విచారించి నేరస్తులైనా మీనుగు మల్లేష్, మీనుగు చంద్రయ్య లకు మూడు సంవత్సరాల జైలు శిక్ష తోపాటు 10 వేల 200 వందల రూపాయల ఫైన్ విధించారు. ఇట్టి కేసులో వాదనలు వినిపించినా ఏపీపీ రాకేష్, సాక్షులను సరైన సమయంలో కోర్టులో ప్రొడ్యూస్ చేసిన కోర్టు కానిస్టేబుల్ సంతోష్.

## ఆర్టీసి డిపోల అభివృద్ధికి కార్మికులదే కీలక పాత్ర

### కే.కొమురయ్య ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సెక్రెటరీ




**హుస్నాబాద్ జూలై 31(తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన డిపో కమిటీని డిపో మేనేజర్‌కుపరిచయం చేశారు.ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సెక్రటరీ కె. కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగాకొమురయ్య మాట్లాడుతూ డిపో అభివృద్ధిలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఉద్యోగులకు యాజమాన్యం సహకారం అందిస్తే డిపో మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాబోయే యూనియన్ ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ ను గెలిపించాలని కోరారు. అలాగే ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేసే ప్రక్రియలో ఎంప్లాయిస్ యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని, 2021 పే స్కేల్ ఏరియర్స్ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అధ్యక్షుడిగా సంజీవ్ చారి, కార్యదర్శిగా రాజు, చైర్మన్‌గా వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమారస్వామి, కోశాధికారి గా శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలిగా వనజ, మహిళా కార్యదర్శిగా సరిత, రీజినల్ సభ్యులుగా రాజయ్య, శ్రీశైలం, వనితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సభ్యులు, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు

# డెంగ్యూ నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ ఆదర్శ్ సురభి

- ప్రతిరోజూ పీహెచ్‌సీల్లో కనీసం 300 రక్త పరీక్షలు
- ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశం

**వనపర్తి, జూలై 31 (తెలంగాణ వాణి ప్రతినిధి)**




వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపటాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య శాఖ అధికారులు, మెడికల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో వ్యాధులు నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజూ కనీసం 300 మందికి రక్త పరీక్షలు నిర్వహించి, అనుమానిత కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించాలని ఆదేశించారు. పాము, కుక్క కాటు బాధితులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, క్షయవ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఏఎన్‌సీ నమోదును పెంచడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి నెల అత్యధిక ప్రసవాలు నిర్వహించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.1 లక్ష ప్రోత్సాహక నిధి మంజూరు చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. సాయినాథ్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. చంద్రమోహన్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## శ్రీ ఆందోల్ మైసమ్మ ఆలయంలో కుమ్మర్ల తొలి బోనం



**చౌటుప్పల్, జూలై 31 (తెలంగాణ వాణి)**
చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో కుమ్మర్ల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొలి బోనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి సంఘం నాయకులు పాల్గొని, అమ్మవారికి మట్టి కుండల్లోనే నైవేద్యం సమర్పించాలని, దేవాలయాల్లో కుమ్మర్లకు పూజారులుగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాడూరు వెంకటేశం, జనరల్ సెక్రెటరీ దారిపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాడూరి ఆంజనేయులు, మండలాధ్యక్షులు సిలువేరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి ముత్తయ్య, సిలువేరు లింగస్వామి, కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, సర్పంచులు తిగుళ్ల చంద్రయ్య, చిలువేరు లక్ష్మయ్య, ఉప సర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ, గ్రామ అధ్యక్షులు మల్కాజిగిరి నరసింహ, ఉపాధ్యక్షులు చిలువేరు చిన్న బుచ్చయ్య, గౌరవ అధ్యక్షులు మల్కాజ్గిరి బాబు ,కాశయ్య, గణేష్, మల్లేష్, గణేష్ తదితర గ్రామ కుమ్మరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్‌లో ముగ్గురు ఉద్యోగులకు పదవీ విరమణ సన్మానం

**హసన్ పర్తి జూలై 31(తెలంగాణ వాణి ప్రతినిధి)**




కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్‌లో ఈఈఈ విభాగం మాజీ ప్రొఫెసర్ డాక్టర్ వి. రామయ్య, ఎమ్ అండ్ హెచ్ విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. మంజులతా దేవి, డ్రైవర్ వి. ప్రసాద్‌ల పదవీ విరమణ సందర్భంగా సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ,డాక్టర్ వి. రామయ్య 32 సంవత్సరాల పాటు వివిధ కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సంస్థ అభివృద్ధికి విశేష సేవలందించారని కొనియాడారు.డాక్టర్ జి. మంజులతా దేవి 14 సంవత్సరాలు,వి. ప్రసాద్ 18 సంవత్సరాలు అంకితభావంతో సేవ లందించారని ప్రశంసించారు.కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, అధ్యాపకులు,అధికారులు, సిబ్బంది పదవీ విరమణ పొందిన వారికి శాలువాలు కప్పి,జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.వారి సేవలను అభినందిస్తూ, పదవీ విరమణ జీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మరుగుదొడ్లు లేక అవస్థలు

- **బయటకు వస్తే ఒంటికి, రెంటికి తప్పని తిప్పలు**
- **అయినా స్పందించని మునిసిపల్ అధికారులు**

**వనపర్తి, జూలై 31, (తెలంగాణ వాణి ప్రతినిధి )**



వనపర్తి మున్సిపాలిటీలలో మూతపడ్డ మరుగుదొడ్ల (నిరుపయోగమైన టాయిలెట్లు) సమస్య తీవ్రంగా ఉంది. లక్షలాది రూపాయల నిధులతో నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు, షీ-టాయిలెట్లు సరైన నిర్వహణ లేక, నీటి సౌకర్యం కరువై మూలన పడుతున్నాయి. దీనివల్ల ముఖ్యంగా విద్యార్థినులు, మహిళలు, సామాన్య ప్రజలు బహిరంగ మలమూత్ర విసర్జన చేయాల్సి వస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కమాన్ చౌరస్తా లో ఉన్న మరుగుదొడ్లు కొద్ది రోజులుగా మూత పడి ఉంది. వనపర్తి జిల్లా వ్యాప్తంగా బహిరంగ మూత్రశాలలు, మరుగుదొడ్లు ఒక్క చోట కూడా అందుబాటులో లేవు. దీంతో ప్రజలు పడుతున్న పాట్లు ఇంతా అంతా కాదు. వనపర్తిలో ప్రభుత్వం నియోజకవర్గాల్లోని జనాభాను, ఇతర అంశాలను ఆధారం చేసుకొని వనపర్తిని జిల్లాగా మార్చింది. దీంతో ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు విస్తరిస్తాయని ప్రజలు ఆశించారు. కానీ, ఆశలు అడియాశలు అవుతున్నాయని రోజులు గడిచే కొద్ది ప్రజలకు అర్థమౌతుందన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం వివిధ రంగాల్లో దినదిన అభివృద్ధి చెందుతుంది. కి.మీ.కొద్ది నూతన కాలనీలు నిర్మాణం జరుగుతున్నాయి. అయినా కూడా మౌలిక సదుపాయాల కల్పన కలగానే మిగిలింది.

**పలు ప్రభుత్వ కార్యాలయాల్లో**

నిత్యం వివిధ పనులపై పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారు. అక్కడక్కడ సంతరోజుల్లో వేలాది మంది రాకపోకలతో కళకళ లాడుతుంటాయి. పలు విద్యా సంస్థలు, విద్యార్థుల రాకపోకలు ప్రతీరోజు జరుగుతున్నాయి. కనీసం ఒక్క చోట కూడా బహిరంగ మరుగు దొడ్డి లేకపోవడం శోచనీయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసేదిలేక ఇళ్ల మధ్య, విద్యుత్ నియంత్రికల వద్ద, ముళ్ల పొదలు, పాడుబడ్డ పరిసరాల్లో చాటుగా మూత్రవిసర్జన చేస్తున్నారు. ఈ కారణంగా పరిసర ప్రాంతాలు కలుషితం కావడంతో పాటు దుర్వాసనతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెబుతున్న మాటలు, చేతలకు ఎలాంటి పొంతన లేకుండా పోతుందని ప్రజలు వాపోతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రజలు రద్దీగా ఉండే చోట మున్సిపాలిటీ శౌచాలయాలు (మరుగుదొడ్లు ) ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. పెరుగుతున్న పట్టణీకరణతో మరుగుదొడ్లు ఏర్పాటు అత్యవసరమైంది. గతంలో పాత బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, కొత్త బస్టాండ్, గాంధీ చౌక్ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. గాంధీచౌక్లో గతంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉండేవి. రహదారుల విస్తరణ పనుల్లో తొలగించారు. గాంధీచౌక్ తో పాటు

మిగిలిన ప్రాంతాల్లో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇక్కడ సుమారు 6-7 మూత్రశాలలు, మరుగుదొడ్లు అవసరం ఉండగా కేవలం నాలుగు మాత్రమే నిర్మించారు. పట్టణంలో లక్షకు పైగా జనాభా ఉంది. మరో 20- 30 వేల మంది వివిధ ప్రాంతాల నుంచి నిత్యం జిల్లా కేంద్రానికి వచ్చి పోతుంటారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో అత్యధిక సమూహం, కిలోమీటరు దూరం ఉన్న ప్రాంతాల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని నిబంధనలు చెబుతున్నాయి. అధికారులు తగిన చొరవ చూపడం లేదన్న విమర్శలున్నాయి. పట్టణంలోని జమ్మి చెట్టు, గాంధీ చౌక్, పానగల్ రోడ్డు, బసవన్న గడ్డ, మర్రికుంట దగ్గర ఏర్పాటు చేయాలి అని ప్రజలు కోరుతున్నారు.

## నేటి మహాధర్నాను విజయవంతం చేయాలి: తపస్ జిల్లా అధ్యక్షుడు భునేకర్ సంతోష్

**ఎల్లారెడ్డి, జూలై 31 (తెలంగాణ వాణి):**




ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 1న హైదరాబాద్ ఇంద్రాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తపస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు భునేకర్ సంతోష్ పిలుపునిచ్చారు. పెండింగ్ పీఆర్సీ, 51 శాతం ఫిట్‌మెంట్, డీఏలు, సీపీఎస్ రద్దు, ఓపీఎస్ అమలు, జీవో 317 బాధితులకు న్యాయం, జీవో 25 సవరణతో పాటు ఎస్ఎస్ఏ, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే మహాధర్నా లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్రనాథ్ ఆర్య, రాష్ట్ర కార్యదర్శి రాఘవరెడ్డి , రాష్ట్ర బాధ్యులు భాస్కరాచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ , కోశాధికారి లక్ష్మీపతి పాల్గొన్నారు.

## మడేలేశ్వరస్వామి బోనాల ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, జూలై 31, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ మడేలేశ్వరస్వామి దేవాలయంలో వైభవంగా నిర్వహిస్తున్న బోనాల పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ మడేలేశ్వరస్వామి వారి ఆశీస్సులతో పట్టణ ప్రజలందరూ పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దేవాలయంలో ఇంకా కొంత మరమ్మతుల పనులు మిగిలి ఉన్నాయని రజక సంఘం ప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. స్వామివారి కృపాకటాక్షాలతో దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని మున్సిపల్ చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు వరంగంటి సదానందం, బూరుగుపల్లి రాము, సంఘ సభ్యులు, భక్తులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2 కోట్ల నకిలీ డీఏపీ ఎరువుల ముఠా గుట్టురట్టు



**హుజూర్‌నగర్, జూలై 31 (తెలంగాణ వాణి):**
మఠంపల్లి పోలీసులు నకిలీ డీఏపీ ఎరువుల తయారీ, విక్రయ ముఠాను ఛేదించి సుమారు రూ.2 కోట్ల విలువైన ఎరువులు, యంత్రాలు, ప్రింటింగ్ సామగ్రి, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వ్యవసాయ శాఖ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ప్రధాన నిందితుడు కొండేటి పిచ్చిరెడ్డితో పాటు మొత్తం ఎనిమిది మందిపై కేసు నమోదు చేయగా, ఆరుగురిని అరెస్ట్ చేసి ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ ముఠా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో నకిలీ ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. రైతులు అధికారిక డీలర్ల వద్ద నుంచే ఎరువులు కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, అనుమానాస్పద ఎరువులపై వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోదాడ డీఎస్పీ సూచించారు.

## నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘం అధ్యక్షులకు సన్మానం



**చౌటుప్పల్ జులై 31 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో టై మరియు డై అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘం అధ్యక్షులు చౌటుప్పల్ సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు, కుంట్ల గూడెం అధ్యక్షులు వనం సుదర్శన్, ఏపూర్ అధ్యక్షులు తాటి రవీందర్, పలివెల అధ్యక్షులు చెరుకు మార్కండేయ, ఎల్లంకి అధ్యక్షులు మిర్యాల ఉపేందర్ లను సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షులు దోర్నాల కొండల రావు, గౌరవ అధ్యక్షులు అమృతం దశరథ, కార్యదర్శి చెరుకు గాంధీ, మాజీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## 140 మంది పారిశుద్ధ్య కార్మికులకు పీపీఈ కిట్ల పంపిణీ

**భైంసా, జూలై 31 (తెలంగాణ వాణి)**
భైంసా మున్సిపాలిటీలో 140 మంది పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి పీపీఈ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల ఆరోగ్య రక్షణ, సంక్షేమం కోసం తొలిసారిగా పీపీఈ కిట్లు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కిట్‌లో యూనిఫాం వస్త్రం, రెయిన్‌కోట్, షూస్, సబ్బులు, హెయిర్ ఆయిల్ తదితర రక్షణ సామగ్రి ఉన్నట్లు చెప్పారు. ఆగస్టు 15 నాటికి కొత్త యూనిఫాంలతో విధులకు హాజరై ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లింగయ్య,పాలకవర్గ కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరి తల్లికి ప్రత్యేక పూజలు.. వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం**



**పెద్దపల్లి, జూలై 31 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శుక్రవారం సందర్శించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టులోకి వస్తున్న వరద ప్రవాహం, నీటి నిల్వలు, ప్రస్తుత పరిస్థితులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గోదావరి తల్లికి సంప్రదాయబద్ధంగా వాయినం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరి తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలను కాపాడాలని ప్రార్థించారు. అనంతరం ప్రాజెక్టు పరిస్థితులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే, వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, సర్పంచ్‌లు, ఆరు ముళ్ళ. మాదేవి, మల్లేష్,ఆంబోతు రవి నాయక్,ఉప సర్పంచ్లు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉరుమెట్ల రాజలింగం, పుదరి సత్తయ్య గౌడ్, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్ల పోస్టర్ విడుదల



**లక్షెట్టిపేట, జూలై 31 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ అడ్మిషన్ల పోస్టర్‌ను ప్రిన్సిపాల్ డా. మహాత్మా సంతోష్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డా. తన్నీరు సురేష్ విడుదల చేశారు.స్టడీ సెంటర్ నం.232లో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులకు ఆగస్టు 7 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఉద్యోగులు, గృహిణులు, చదువు మధ్యలో నిలిపివేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యూజీసీ, న్యాక్ గుర్తింపు పొందిన ఈ డిగ్రీ అన్ని ఉద్యోగాలకు సమాన అర్హత కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. మహాత్మా సంతోష్, కోఆర్డినేటర్ డా. తన్నీరు సురేష్ అధ్యాపకులు డా. సంతోష్ కుమార్, డా. తిరుపతి , జాడి శంకరయ్య, లైబ్రేరియన్ నాగేశ్వర్,సంధ్యారాణి, రాజ్ కుమార్, మల్లయ్య , శ్రీనివాస్, కవిత ఓపెన్ యూనివర్సిటీ బోధనేతర సిబ్బంది సత్యనారాయణ పాల్గొన్నారు.

## భూముల రామ్మోహన్‌కు పదవి విరమణ సన్మానం




**మంచిర్యాల, జులై 31 (తెలంగాణ వాణి):**
కమర్షియల్ టాక్స్ శాఖలో ఏసీటీఓగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన టీఎన్జీవో మంచిర్యాల జిల్లా మాజీ కార్యదర్శి భూముల రామ్మోహన్‌కు టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌ను శాలువాతో సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సంఘం, హౌసింగ్ సొసైటీ అభివృద్ధికి రామ్మోహన్ అందించిన సేవలను గడియారం శ్రీహరి కొనియాడారు. ఉద్యోగుల సంక్షేమం, సంఘం బలోపేతానికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సంఘానికి తన సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు. రామ్మోహన్ కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు సంద అశోక్, కందుకూరి సురేష్ బాబు, పుప్పాల హనుమంతరావు, కందుకూరి రవి బాబు, బొడ్డు శ్రావణ్ కుమార్, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, సతీష్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి, రాంకుమార్, శివ ప్రసాద్, నరేందర్, కేజియా రాణి, సునీత, పద్మలత, ప్రభు, నాగుల గోపాల్, అజయ్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రామకృష్ణాపూర్, జూలై 31 (తెలంగాణ వాణి):**
నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సామాజిక ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ నూతన కార్యవర్గం పనిచేయాలని సభ్యులు ఆకాంక్షించారు.గౌరవ అధ్యక్షుడిగా తూముల మల్లేష్, గౌరవ సలహాదారులుగా సందిల్ల శంకర్, కురుమిళ్ల శ్రీనివాస్, తుముల రాజేశం ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా సూత్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా విజ్జిగిరి శ్రీనివాస్, కోశాధికారిగా తంగళ్లపల్లి శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు.ఉపాధ్యక్షులుగా కురుమిళ్ల మోహన్, మందపల్లి సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిప్పబత్తిని రాజమౌళి, ఆర్గనైజర్ సెక్రటరీగా మందపల్లి మహేందర్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా తూముల మహేష్, చిలువేరు వెంకటేష్, సహాయ కోశాధికారిగా శ్రీగాది సురేష్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా శ్రీగాది వేణు, శ్రీరాముల శంకర్, సందిల్ల చంద్రమౌళి, సూత్రాల శంకర్, బొమ్మకంటి సంపత్, విజ్జిగిరి స్వామి, మేడిపల్లి సుధాకర్, జంపాల రమేష్, మూడేపల్లి సాయి కిరణ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**లక్షెట్టిపేట్ జులై 31 (తెలంగాణ వాణి)**
లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులోజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ లతో కలిసి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు చెత్త సేకరణ, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. త్రాగునీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని పాతకొమ్ముగూడెం గ్రామంలోని చెరువును మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ తో కలిసి పరిశీలించారు. చెరువు పరిస్థితి, నీటి నిల్వలు తదితర అంశాలపై సంబంధిత



అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు తమ ఇండ్లను నిర్ణీత విస్తీర్ణంలో త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బంది హాజరు, పారిశుధ్య నిర్వహణ, ఓ.పి., ల్యాబ్, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా టీఆర్ఎస్ యూత్ నాయకుడు సుమన్

**లక్షెట్టిపేట, జూలై 31 (తెలంగాణ వాణి):**
భారీ వర్షాల కారణంగా ఊత్కూర్ 9వ వార్డులో పలు ఇళ్లలోకి వరద నీరు చేరడంతో టీఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షుడు మారిశెట్టి సుమన్ బాధితులకు అండగా నిలిచారు. స్వంత జేసీబీతో డ్రైనేజీలోని పూడిక తొలగించి వరద నీరు వెళ్లేలా చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజలు సమయానికి సహాయం అందించిన సుమన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, వరద సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 9వ వార్డులో ప్రతి ఏడాది వరదలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని



కోరారు. ఈ వరద సహాయక చర్యల్లో యూత్ నాయకులు దర్శనాల వంశీ, రాయలింగు, రమేష్, దేవేందర్, జనార్దన్, బన్నీ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## నెన్నెల ఫోరం అధ్యక్షులకు ఎమ్మెల్యే సన్మానం

**బెల్లంపల్లి, జూలై 31 (తెలంగాణ వాణి):**
నెన్నెల మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా జాడి రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా బైరీ సాయిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి వారిని అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బొమ్మెన హరీష్‌గౌడ్, నాయకులు సుంకరి శ్రీనివాస్, గురునాథం మల్లాగౌడ్, తిరుపతిరెడ్డి, లావుడ్య రమేశ్, ఉయ్యాల మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, జూలై 31, (తెలంగాణ వాణి)**
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని.. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో వివరాలు సమర్పించని ప్రతి ఓటరు తమ బాధ్యతగా వెంటనే వివరాలు అందించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం వరకు నియోజకవర్గ వ్యాప్తంగా 64.65 శాతం మాత్రమే నమోదు కావడం జరిగిందని తెలిపారు. బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో దేవాలయాలకు వచ్చే భక్తులతో పాటు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరికి ఎస్ఐఆర్ అంశంపై అవగాహన కల్పించడంతోపాటు.. ప్రక్రియలో పాల్గొనేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి ఓటు అత్యంత కీలకమని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ముగియడానికి మరో 10 రోజుల సమయం ఉన్నందున



అర్హులైన ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణుల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు బ్రాహ్మణుల కోసం ఫంక్షన్ హాల్ నిర్మించి అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్ అంతిరెడ్డి, బండి శంకర్, బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం

**ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు**



**మంచిర్యాల, జూలై 31 (తెలంగాణ వాణి):**
తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం వంటివని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.నస్పూర్‌లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వారోత్సవాల కరపత్రాలు, పోస్టర్లను విడుదల చేశారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, బిడ్డ కోరిన ప్రతిసారీ పాలు ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచడంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.జిల్లాలోని వైద్యులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, విశ్వేశ్వర్ రెడ్డి, డీపీఓ ప్రశాంతి, వసుమతి, సుమన్‌తో పాటు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతల ఆగ్రహం

- నూజివీడు సీడ్స్ ఎదుట రైతుల రాస్తారోకో
- గట్టు దుద్దెనపల్లి వద్ద రైతుల ఆందోళన
- మూడు గంటలుగా కదలని ట్రాఫిక్

**తిమ్మాపూర్, జూలై 31, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
పండిన పంటకు నాలుగు నెలలుగా డబ్బులు చెల్లించకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న నూజివీడు సీడ్స్ లిమిటెడ్ యాజమాన్యం తీరుకు నిరసనగా అన్నదాతలు రోడ్డెక్కారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం గట్టు దుద్దెనపల్లిలోని నూజివీడు సీడ్స్ కంపెనీ ఎదుట సుమారు 1000 మంది రైతులు కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగారు. కంపెనీ ఇచ్చిన మేల్, ఫిమేల్ విత్తన వడ్లను సాగు చేస్తే సరైన దిగుబడి రాలేదని, దీనివల్ల తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు కంపెనీ





తక్షణమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, మంచిర్యాల, ఆదిలాబాద్ తదితర జిల్లాల నుంచి రైతుల వద్ద ధాన్యం సేకరించి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు డబ్బులు ఇవ్వకుండా యాజమాన్యం తమను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటోందని మండిపడ్డారు. కంపెనీ గేటు ముందు గత మూడు గంటలుగా బైఠాయించి ధర్నా చేస్తున్నప్పటికీ, యాజమాన్య ప్రతినిధులు ఎవరూ బయటకు వచ్చి తమ సమస్యను పట్టించుకోకపోవడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రోడ్డుపై రైతులు ఆందోళన చేపట్టడంతో కరీంనగర్ - వరంగల్ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. మోసపూరిత విధానాలతో రైతులను నిండా ముంచుతున్న నూజివీడు సీడ్స్ యాజమాన్యంపై ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, రైతుల కష్టార్జితాన్ని ఇప్పించాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.

## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**పంటల సాగులో సమతుల్యత పాటించాలి : సుదర్శన్ రెడ్డి**



**ఆదిలాబాద్, జూలై 31 (తెలంగాణ వాణి):**
భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులు పంటల సాగులో సమతుల్యత పాటించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, దెబ్బతిన్న రహదారులు, వంతెనలను వెంటనే మరమ్మతు చేయాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున వరికి బదులుగా ఆయిల్‌పామ్, కంది, నువ్వులు, పత్తి వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు.
సీఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించగా, కలెక్టర్లు జిల్లాల్లో వర్షాల పరిస్థితి, ప్రాజెక్టుల నీటి నిల్వలు, పంటల సాగు వివరాలను ప్రభుత్వ సలహాదారుకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, ఆదిలాబాద్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజేశ్వర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెమిడియేషన్‌తో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచాలి : ఎంఈఓ శ్రీనివాస్



**హసన్‌పర్తి, జూలై 31(తెలంగాణ వాణి ప్రతినిది)**
ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల శిక్షణ రెండో విడత ముగింపు సందర్భంగా హసన్‌పర్తి మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ, రెమిడియేషన్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వర్క్‌షీట్లు, సిలబస్, పాఠ్యపుస్తకాల అనుసంధానంతో బోధన సాగించాలని తెలిపారు. ప్రతి ఐదు రోజుల బోధన అనంతరం ప్రాక్టీస్ షీట్లు నిర్వహించాలని సూచించారు.తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో తరగతివారీగా నిర్దేశించిన నైపుణ్యాలను ప్రతి విద్యార్థి సాధించేలా కృషి చేయాలని, కంప్యూటర్ విద్య, వ్యాయామ విద్యకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో విషయ నిపుణులు శ్రీధర్, కవిత, రేవతి, మల్లేశం, సీఆర్పీ రాజ్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏషియన్ లెజెండ్స్ టీ20 లీగ్ షురూ







## శ్రీలంక లయన్స్‌కు తొలి విజయం..
## ఆగస్టు 2న భారత్-పాకిస్థాన్ హై ఓల్టేజ్ పోరు

**లుసాకా (జాంబియా),** ఏషియన్ లెజెండ్స్ లీగ్ రెండవ సీజన్ అధికారికంగా ప్రారంభమైంది. మొదటి సీజన్ సాధించిన ఘన విజయాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఈ లీగ్ మరింత భారీ స్థాయిలో అలరించేందుకు సిద్ధమైంది. మొదట ఈ టోర్నమెంట్ కేన్యాలోని నైరోబీలో జరగాల్సి ఉన్నప్పటికీ, షెడ్యూల్ మార్పుల కారణంగా జూలై-ఆగస్టు నెలల్లో జాంబియాలోని లోటస్ స్పోర్ట్స్ క్లబ్ గ్రౌండ్‌లో నిర్వహించబడుతోంది. మొత్తం 19 టీ20 మ్యాచ్‌లు జరగనున్న ఈ టోర్నీలో తొలి పోరు శ్రీలంక లయన్స్, ఆఫ్ఘనిస్తాన్ పఠాన్స్ జట్ల మధ్య జరిగింది. దీనిలో శ్రీలంక విజయం సాధించింది. విశ్రాంత ఆటగాళ్ల ఆసియా కప్‌గా ప్రసిద్ధి చెందిన ఈ లీగ్‌లో కేవలం ఆసియా దేశాల మాజీ అంతర్జాతీయ క్రికెటర్లు మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సీజన్‌లో ఇండియన్ రాయల్స్, పాకిస్తాన్ పాంథర్స్, శ్రీలంకన్ లయన్స్, ఆఫ్ఘనిస్తాన్ పఠాన్స్, బంగ్లాదేశ్ టైగర్స్ మరియు రెస్ట్ ఆఫ్ ఆసియన్ స్టార్స్ అనే ఆరు ఫ్రాంచైజీ జట్లు తలపడుతున్నాయి. ఈ టోర్నమెంట్‌లో అత్యంత ఆసక్తికరమైన, హై-వోల్టేజ్ మ్యాచ్ ఆగస్టు 2న ఇండియన్ రాయల్స్ మరియు పాకిస్తాన్ పాంథర్స్ మధ్య జరగనుంది. ఈ ప్రత్యర్థుల పోరు కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇండియన్ రాయల్స్ తరఫున శిఖర్ ధావన్, సురేష్ రైనా, దినేష్ కార్తీక్, హర్భజన్ సింగ్, యూసుఫ్ పఠాన్, అంబటి రాయుడు, రిషి ధావన్, స్టువర్ట్ బిన్నీ వంటి దిగ్గజాలు మైదానంలోకి దిగుతున్నారు. అలాగే పాకిస్తాన్ పాంథర్స్ జట్టులో మహమ్మద్ హఫీజ్, షోయబ్ మాలిక్, వహాబ్ రియాజ్, సయీద్ అజ్మల్, కమ్రాన్ అక్మల్, సోహైల్ తన్వీర్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. వీరితో పాటు తిసారా పెరీరా, తిలకరత్నే దిల్షాన్, షకీబ్ అల్ హసన్, అస్గర్ అఫ్గాన్ లాంటి ఆసియా క్రికెట్ దిగ్గజాలు కూడా ఈ లీగ్‌లో పాల్గొంటున్నారు. ఈ మ్యాచ్‌లు ప్రపంచవ్యాప్తంగా లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రసారం కానున్నాయి.

# భారత హాకీ జట్టుకు కొత్త లుక్

## బ్లూ జెర్సీకి గుడ్‌బై..
## ప్రపంచకప్‌లో కాషాయ జెర్సీతో బరిలోకి భారత్




**న్యూఢిల్లీ,** భారత హాకీ జట్లు ఎన్నో ఏళ్లుగా ధరిస్తున్న సంప్రదాయ బ్లూ జెర్సీకి వీడ్కోలు పలికాయి. రానున్న ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచకప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు తొలిసారిగా కాషాయ రంగు జెర్సీతో బరిలోకి దిగనున్నాయి. నెదర్లాండ్స్, బెల్జియంలో ఆగస్టు 15 నుంచి 30 వరకు జరిగే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని హాకీ ఇండియా కొత్త జెర్సీలను ఆవిష్కరించింది. కొత్త జెర్సీ రంగు ఎంపికపై సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరుగుతోంది. భారత మాజీ కెప్టెన్ వీరెన్ రస్కిన్హా స్పందిస్తూ.. తన కెరీర్ మొత్తం బ్లూ జెర్సీని గర్వంగా ధరించానని, అదే భారత జట్టుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచిందని పేర్కొన్నారు. దీంతో జెర్సీ మార్పుపై చర్చ మరింత ఊపందుకుంది. ఈ విమర్శలకు స్పందించిన హాకీ ఇండియా.. ఈ నిర్ణయం పూర్తిగా సాంకేతిక కారణాలతో తీసుకున్నదేనని స్పష్టం చేసింది. ప్రస్తుతం అంతర్జాతీయ హాకీ మ్యాచ్‌లు ఎక్కువగా నీలం రంగు సింథటిక్ టర్ఫ్‌పై జరుగుతున్నందున, బ్లూ జెర్సీతో ఆటగాళ్లను గుర్తించడం కష్టంగా మారుతోందని తెలిపింది. కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్, ఆటగాళ్లతో విస్తృతంగా చర్చించిన తర్వాతే కొత్త రంగును ఎంపిక చేసినట్లు వెల్లడించింది. మొదట ప్రత్యామ్నాయంగా పసుపు, కాషాయ రంగులను పరిశీలించిన హాకీ ఇండియా.. చివరకు భారత జాతీయ పతాకంలోని ప్రధాన రంగైన కాషాయాన్ని ఖరారు చేసింది. ధైర్యం, త్యాగం, విజయానికి ప్రతీకగా నిలిచే కాషాయ రంగు సాంకేతిక అవసరాలతో పాటు జాతీయ గౌరవాన్ని కూడా ప్రతిబింబిస్తుందని పేర్కొంది. కొత్త జెర్సీలో భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రత్యేక డిజైన్‌లను రూపొందించారు. అశోక చక్రం స్ఫూర్తితో నేవీ బ్లూ ఆకృతులు, ఛాతీపై సుదర్శన చక్రం ఆధునిక రూపకల్పన, భుజాలు, పక్క భాగాల్లో త్రివర్ణ పతాక రంగుల స్ట్రిప్స్‌ను జోడించారు. ముందు భాగంలో 'ఇండియా' అనే పదాన్ని ప్రత్యేక దేవనాగరి శైలిలో ముద్రించి భారత సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించారు. కాషాయ జెర్సీతో పాటు ఇదే నమూనాలో తెలుపు రంగు జెర్సీని కూడా విడుదల చేశారు. ప్రత్యర్థి జట్టు జెర్సీలను బట్టి అవసరమైనప్పుడు ఈ జెర్సీని ఉపయోగించనున్నారు. అయితే సంప్రదాయ బ్లూ జెర్సీకి వీడ్కోలు పలకడంపై అభిమానుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# గిల్ 'మాస్టర్ ప్లాన్'కు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్

## శ్రీలంక టెస్టు సిరీస్‌కు ముందే 15 రోజుల ప్రత్యేక శిక్షణ శిబిరం




**న్యూఢిల్లీ,** భారత క్రికెట్ జట్టు టెస్టు సిరీస్‌లకు సిద్ధమయ్యే విధానంలో ఒక ముఖ్యమైన మార్పు కనిపిస్తోంది. ప్రతి టెస్టు సిరీస్‌కు ముందు ఆటగాళ్లు రెడ్ బాల్ క్రికెట్‌కు సరైన రీతిలో సమాయత్తమయ్యేందుకు 15 రోజుల శిక్షణా క్యాంప్‌ను నిర్వహించాలని కెప్టెన్ శుభమన్ గిల్ భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ)కి సూచించారు. గతంలో న్యూజిలాండ్, సౌతాఫ్రికాలతో జరిగిన టెస్టు సిరీస్‌లలో భారత్ ఓటమి పాలైన నేపథ్యంలో, గిల్ ఇచ్చిన ఈ విలువైన సూచనను బిసిసిఐ సానుకూలంగా పరిగణించినట్లు తెలుస్తోంది. ఆగస్టు 15 నుంచి శ్రీలంకతో ప్రారంభం కానున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు సంబంధించి, సిరీస్ ప్రారంభానికి 18 రోజుల ముందే (జూలై 18న) బిసిసిఐ భారత జట్టును ప్రకటించడం ఈ మార్పునకు నిదర్శనం. అంతేకాకుండా, సిరీస్ ఆరంభానికి ముందే ఆగస్టు 7 నుంచి భారత జట్టు నాలుగు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌లో కూడా పాల్గొననుంది. ఈ ఆసక్తికర పరిణామంపై భారత జట్టు మాజీ బ్యాటర్ హనుమ విహారి తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందిస్తూ, సాధారణంగా టెస్టు సిరీస్‌లు ఐపిఎల్ లేదా ఇతర పరిమిత ఓవర్ల సిరీస్‌లు ముగిసిన వెంటనే జరుగుతుంటాయని, కానీ ఈసారి జట్టును ఇంత త్వరగా ప్రకటించడం అరుదైన విషయమని తెలిపారు. గిల్ సూచనల మేరకే బిసిసిఐ ఈ నిర్ణయం తీసుకుందని, ఇది జట్టు సన్నాహకానికి ఎంతో తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఐసిసి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు అర్హత సాధించే క్రమంలో భారత్‌కు ఈ సిరీస్ అత్యంత కీలకమైనదని, ఇక్కడి రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధిస్తే విన్ పర్సంటేజ్ గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లతో పాటు శ్రీలంక పర్యటన భారత్ ఫైనల్ అవకాశాలను నిర్దేశిస్తుందన్నారు. శ్రీలంకలో పిచ్‌లు మందకొడిగా ఉంటూ, స్పిన్‌కు అనుకూలిస్తాయి కాబట్టి స్వదేశంలో ఆ జట్టును ఎదుర్కోవడం సవాలుతో కూడుకున్నదని విహారి హెచ్చరించారు. భారత బ్యాటర్లు సాధారణంగా స్వీప్ షాట్లు తక్కువగా ఆడుతారని, శ్రీలంక స్పిన్నర్లను ఎదుర్కోవడానికి వారు స్వీప్ షాట్లపై దృష్టి సారించి తగినంత ప్రాక్టీస్ చేయాలని సూచించారు. ఈ సిరీస్ కోసం శుభమన్ గిల్ నాయకత్వంలోని భారత జట్టులో కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, దేవదత్ పడిక్కల్, సారాంశ్ జైన్ వంటి కీలక ఆటగాళ్లు చోటు దక్కించుకున్నారు.



# ఫైనల్‌కు భారత టీటీ జట్లు

**ఢిల్లీ:** కామన్వెల్త్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు ఫైనల్‌కు దూసుకెళ్లాయి. ఢిల్లీలో జరుగుతున్న ఈ టోర్నీలో బుధవారం జరిగిన సెమీఫైనల్స్‌లో భార త్.. ఇంగ్లండ్‌ను చిత్తుచేసి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. మహిళల జట్టు.. 3-1తో, పురుషుల జట్టు 3-0తో ఇంగ్లండ్‌ను ఇంటికి పంపించింది. మహిళల విభాగంలో హైదరాబాదీ ప్యాడ్లర్ ఆకుల శ్రీజ ఆడిన రెండు సింగిల్స్ మ్యాచ్‌ల్లోనూ గెలిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. ఫైనల్స్‌లో భారత జట్లు.. మలేషియాతో అమీతుమీ తేల్చుకోనున్నాయి.




# చలి దెబ్బకు పరుల్‌కు పతకం దూరం

## కామన్వెల్త్‌లో మహిళల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో ఐదో స్థానం..
## ఆసియా క్రీడల్లో పతకమే లక్ష్యమన్న భారత అథ్లెట్

**గ్లాస్గో, జూలై 30:** కామన్వెల్త్ క్రీడల్లో భారత స్టార్ అథ్లెట్ పరుల్ చౌదరీకు నిరాశ ఎదురైంది. మహిళల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో పతక ఆశలతో బరిలోకి దిగిన పరుల్ అనూహ్యంగా ఐదో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 9 నిమిషాల 26.75 సెకన్లలో రేసును పూర్తి చేసిన ఆమె తొలిసారి కామన్వెల్త్ క్రీడల్లో పతకం సాధించాలన్న కలను నెరవేర్చుకోలేకపోయింది. పోటీ అనంతరం మాట్లాడిన పరుల్.. గ్లాస్గోలో నెలకొన్న తీవ్ర చలి తన ప్రదర్శనపై ప్రభావం చూపిందని తెలిపింది. చలి కారణంగా కాళ్ల వేళ్లు బిగుసుకుపోవడంతో ఆశించిన స్థాయిలో పరుగెత్తలేకపోయానని వెల్లడించింది. సన్నద్ధత బాగానే ఉన్నప్పటికీ ప్రతికూల వాతావరణ పరిస్థితులు తన అవకాశాలను దెబ్బతీశాయని పేర్కొంది. ఈ ఫలితంతో కామన్వెల్త్ క్రీడల్లో భారత అథ్లెటిక్స్ జట్టుకు ఎదురైన మరో నిరాశగా నిలిచింది. అయితే ఈ వైఫల్యాన్ని పాఠంగా తీసుకుని రాబోయే ఆసియా క్రీడల్లో పతకం సాధించడమే తన తదుపరి లక్ష్యమని పరుల్ చౌదరీ స్పష్టం చేసింది.




# నీరజ్ చోప్రాకు 5వ స్థానం

## జావెలిన్ ఫైనల్లో ముగ్గురు భారతీయులు..!

**గ్లాస్గో,** ఒలింపిక్ విజేత నీరజ్ చోప్రా అంచనాలు అందుకుంటూ కామన్వెల్త్ గేమ్స్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. గ్లాస్గో వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో గురువారం జరిగిన జావెలిన్ అర్హత రౌండ్‌లో సత్తా చాటిన చోప్రా ఐదో స్థానంలో నిలలిచాడు. అతడితో పాటు ఆకట్టుకున్న మరో ఇద్దరు భారత అథ్లెట్లు యశ్ వీర్ సింగ్, రోహిత్ యాదవ్‌లు సైతం ఫైనల్లో అడుగుపెట్టారు. అందర్నీ ఆశ్చర్యపరుస్తూ శ్రీలంకకు చెందిన రుమేశ్ పథిరగ ఈటెను 82.84 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానం సాధించాడు. కామన్వెల్త్ క్రీడల్లో జావెలిన్ త్రో పోటీ ఆసక్తి రేపుతోంది. గురువారం జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో ముగ్గురు భాతర అథ్లెట్లు ఫైనల్ చేరారు. రెండుసార్లు ఒలింపిక్ విజేత నీరజ్ చోప్రాతో పాటు యశ్ వీర్ సింగ్, రోహిత్ యాదవ్‌లు పతక వేటకు అర్హత సాధించారు. చోప్రా 79.61 మీటర్ల దూరం ఈటెను విసరగా.. 78.37 మీటర్లకు పరిమితమైన రోహిత్ 9వ స్థానంతో, యశ్ (78.36 మీటర్లు) పదో ప్లేస్‌తో ఫైనల్ చేరారు. పారిస్ ఒలింపిక్స్‌లో 90 మీటర్ల మార్క్ అందుకొని స్వర్ణం ఎగరేసుకుపోయిన అర్షద్ నదీమ్(పాకిస్థాన్) సైతం 73.63 మీటర్లతో క్వాలిఫై అయ్యాడు. అయితే.. నేరుగా అర్హతకు నిర్దేశించిన 84 మీటర్ల దూరం ఏ ఒక్కరూ అందుకోలేదు. ఆగస్టు1వ తేదీ, శనివారం ఫైనల్ జరుగనుంది.



# ‘శ్రీనివాస మంగాపురం’తో ఆకట్టుకున్న జయకృష్ణ-రాషా తడాని

### లవ్, యాక్షన్, ఎమోషన్స్‌తో అలరించిన అజయ్ భూపతి చిత్రం

**హైదరాబాద్, జూలై 30:** ఘట్టమనేని కుటుంబం నుంచి హీరోగా పరిచయమైన జయకృష్ణ, ప్రముఖ నటి రవీనా టండన్ కుమార్తె రాషా తడాని జంటగా నటించిన ‘శ్రీనివాస మంగాపురం’ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆర్ఎక్స్ 100, మంగళవారం చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ చిత్రం ప్రేమ, యాక్షన్, కుటుంబ భావోద్వేగాల మేళవింపుగా రూపొందింది. తిరుపతి నేపథ్యంలో సాగే ఈ కథలో నగరానికి వచ్చిన శ్రీను (జయకృష్ణ) ప్రభావశీలి పెద్దిరెడ్డి (శ్యామ్) కుమార్తె మంగ (రాషా తడాని)ని ప్రేమిస్తాడు. ఆమె జీవితానికి సంబంధించిన ఓ రహస్యం వెలుగులోకి రావడంతో కథ ఆసక్తికర మలుపులు తిరుగుతుంది. శ్రీను గతం, మంగతో ఉన్న అనుబంధం, వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి మధ్య జరిగిన సంఘటనలు చివరికి కథను భావోద్వేగభరిత క్లైమాక్స్‌కు తీసుకెళ్తాయి. సినిమా తొలి భాగం ప్రేమకథ, పాటలు, కామెడీతో సాగగా.. ద్వితీయార్థంలో ఫ్లాష్‌బ్యాక్, యాక్షన్, ఎమోషనల్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. దర్శకుడు అజయ్ భూపతి ఈసారి ప్రయోగాల కంటే కమర్షియల్ అంశాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. కథలో కొత్తదనం తక్కువగా ఉన్నప్పటికీ, భావోద్వేగాలు, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు బలం చేకూర్చాయి. హీరో జయకృష్ణ తొలి చిత్రంలోనే మంచి నటన కనబరిచారు. ముఖ్యంగా భావోద్వేగ, యాక్షన్ సన్నివేశాల్లో ఆకట్టుకున్నారు. రాషా తడాని తన అందం, అభినయంతో ప్రేక్షకులను మెప్పించారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోహన్ బాబు తన అనుభవంతో పాత్రకు బలం చేకూర్చగా, శ్యామ్ ప్రతినాయకుడిగా ఆకట్టుకున్నారు. బ్రహ్మాజీ, నరేష్‌ల హాస్య సన్నివేశాలు వినోదాన్ని పంచాయి. సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు మరో ప్రధాన బలంగా నిలిచాయి. నిర్మాణ విలువలు, ఛాయాగ్రహణం కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. మొత్తంగా ‘శ్రీనివాస మంగాపురం’ ప్రేమ, యాక్షన్, భావోద్వేగాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరిస్తోంది. కొత్త జంట జయకృష్ణ--రాషా తడాని నటన ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

# దృశ్యకావ్యంలా ‘రామాయణ’ ట్రైలర్








### హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో నితీశ్ తివారీ మాయాజాలం..

## రణ్‌బీర్, యశ్ పాత్రలు హైలైట్

ముంబై, జూలై 30: భారతీయ ఇతిహాసాల్లో చిరస్థాయిగా నిలిచిన రామాయణం మరోసారి వెండితెరపై అద్భుత దృశ్యకావ్యంగా ఆవిష్కృతం కానుంది. దర్శకుడు నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ‘రామాయణ’ ట్రైలర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అత్యున్నత నిర్మాణ విలువలు, హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్, అద్భుత గ్రాఫిక్స్‌తో రూపొందిన ట్రైలర్ సినిమాపై భారీ అంచనాలను మరింత పెంచింది. ట్రైలర్ ప్రారంభంలో ‘దేవలోకం.. భూలోకం.. పాతాళలోకం.. ముల్లోకాల్లో ఇక ఒక్కటే సామ్రాజ్యం.. రావణ రాజ్యం’ అనే డైలాగ్‌తో రావణుడి పాత్రలో యశ్‌ను పరిచయం చేశారు. అనంతరం ‘చీకట్లను పారదోలేందుకు ప్రతి యుగంలోనూ శ్రీమహావిష్ణువు అవతరిస్తాడు’ అనే నేపథ్యంతో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్‌ను చూపించిన తీరు ఆకట్టుకుంటోంది. ప్రశాంతత, ధర్మనిష్ఠను ప్రతిబింబించే రాముడిగా రణ్‌బీర్ నటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీతారాముల కల్యాణం, వనవాసం, రావణుడితో యుద్ధం వంటి కీలక ఘట్టాలను విజువల్ వైభవంతో ఆవిష్కరించారు. సాధారణంగా మృదుస్వభావిగా కనిపించే సీతాదేవిని ఈ చిత్రంలో ఖడ్గం పట్టిన యోధురాలిగా చూపించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. పుష్పక విమానాన్ని భారీ తామరపువ్వు ఆకారంలో డిజైన్ చేయగా, జటాయువు, ఐరావతం వంటి పాత్రలను అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్‌తో తీర్చిదిద్దారు. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవీ దూబే, భరతుడిగా ఆదినాథ్ కొఠారే, కైకేయిగా లారా దత్త, మంథర పాత్రలో శీబా చద్దా తమ పాత్రలకు న్యాయం చేసినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. శూర్పణఖ పాత్రలో రకుల్ ప్రీత్ సింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, వివేక్ ఒబెరాయ్ విద్యుజ్జిహ్వా పాత్రలో కనిపించారు. పరశురాముడి పాత్రలోనూ రణ్‌బీర్ కనిపించడం ప్రేక్షకులకు సర్‌ప్రైజ్‌గా మారింది. ప్రపంచ ప్రఖ్యాత సంగీత దర్శకుడు హాన్స్ జిమ్మర్, ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు మరింత బలం చేకూర్చింది. విజువల్స్‌కు తగ్గట్టుగా సంగీతం ప్రతి సన్నివేశాన్ని మరింత భావోద్వేగంగా మలిచింది. దాదాపు రూ. 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తొలి భాగం ఈ ఏడాది దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రామానంద్ సాగర్ రూపొందించిన రామాయణం ధారావాహికలో రాముడిగా నటించిన అరుణ్ గోవిల్ ఈ చిత్రంలో దశరథుడి పాత్రలో కనిపించనున్నారు. ట్రైలర్ విడుదలతో భారతీయ సినీ ప్రేక్షకుల్లో ఈ చిత్రంపై అంచనాలు మరింత పెరిగాయి.

# ఆస్ట్రేలియా వెకేషన్‌లో త్రిష..

### ఒక్క క్యాప్షన్‌తో మొదలైన చర్చ



స్టార్ హీరోయిన్ త్రిష తాజాగా చేసిన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ధనుష్‌తో మ-రోసారి వెంకీ అట్లూరి.. ధనుష్ ‘సార్’ సినిమాతో తెలుగు, తమిళ ప్రేక్షకులను ఒకేసారి ఆకట్టుకున్న దర్శకుడు వెంకీ అట్లూరి. తమిళ స్టార్ ధనుష్‌తో మరోసారి జతకట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని వెంకీ అట్లూరి తాజాగా ఓ ఇంటర్వ్యూలో అధికారికంగా వెల్లడించారు. ఇప్పటికే ధనుష్‌కు కొత్త కథకు సంబంధించిన స్టోరీ లైన్ వినిపించానని, ఆయన నుంచి సానుకూల స్పందన లభించిందని వెంకీ తెలిపారు. ప్రస్తుతం తాను తెరకెక్కిస్తున్న ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ సినిమా విడుదలైన తర్వాత ఈ కథపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి ప్రీ-ప్రొడక్షన్ పనులు ప్రారంభిస్తానని చెప్పారు. ఈసారి ధనుష్‌ను పూర్తిగా భిన్నమైన అవతారంలో చూపించబోతున్నట్లు వెంకీ అట్లూరి వెల్లడించారు. ‘పోలీస్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే యాక్షన్ ఎమోషనల్ డ్రామాగా ఈ సినిమా రూపొందనుంది. కథలో బలమైన భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలకు కూడా పెద్దపీట వేయనున్నాం’ అని చెప్పారు. గతంలో వెంకీ అట్లూరి దర్శకత్వంలో ధనుష్ నటించిన ‘సార్’ (ఖుఫ్త్రఅ) చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి విజయాన్ని సాధించింది. ముఖ్యంగా విద్యా వ్యవస్థ నేపథ్యంలో రూపొందిన ఆ చిత్రం ఇద్దరికీ మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఇప్పుడు అదే విజయవంతమైన కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నటీనటులు, నిర్మాత, షూటింగ్ షెడ్యూల్ వంటి పూర్తి వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉ ంది. ప్రస్తుతం వెంకీ అట్లూరి ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ పనులతో బిజీగా ఉండగా, ధనుష్ కూడా వరుస చిత్రాలతో తీరిక లేకుండా ఉన్నారు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో రానున్న కొత్త సినిమా ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavani1@gmail.com